నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 08, అక్టోబర్ 2025 16 పేజీలు











# స్థానిక ఎన్నికల్లో పార్టీలకు..
# గుర్తులు కేటాయింపు

**స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల సంఘం ఈనెల 9న నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో జాతీయ, రాష్ట్ర పార్టీలకు గుర్తులు కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుర్తింపు పొందిన పార్టీల నుండి పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీలకు కేటాయించిన గుర్తులపై ప్రచారం చేసుకోవడంతోపాటు పార్టీ గుర్తులే కేటాయిస్తారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తు, భారతీయ జనతా పార్టీకి కమలం, బీఎస్పీకి ఏనుగు, అమ్మ ఆద్మీ పార్టీకి చీపురు, సిపిఎం కు సుత్తి కొడవలి నక్షత్రం, భారత రాష్ట్ర సమితికి కారు, ఎంఐఎం కు గాలిపటం గుర్తులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు వెంటనే జరగనున్నందున ఓటర్ల చేతుల వేళ్ళపై సిరాచుక్క పెట్టే విషయమై ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది. ఈనెల 23, 27 తేదీలలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ల ఎడమ చేయి చూపుడు వేలు పై సిరాచుక్క వేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.**

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

ఈనెల 31, నవంబర్ 4, 8 తేదీలలో మూడు దశల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు వచ్చిన ఓటర్ మధ్య వేలుపై సిరా చుక్క వేయాలని ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లకు, జిల్లా పరిషత్ సీఈఓ లకు, డిపిఓ లకు, ఎంపీడీవోలకు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకుంటూ వెళుతుంది. అయితే బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించిన విషయంలో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో విచారణ చేపట్టి ఈనెల ఎనిమిదికి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. నేడు హైకోర్టు ఈ రిజర్వేషన్ల

2 లో..



**ఉత్తర్వులు జారీ చేసిన ఎన్నికల సంఘం**

**సిరా చుక్కపై స్పష్టత ఇచ్చిన ఎన్నికల సంఘం**

**ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో ఓటరు ఎడమ చేయి చూపుడువేలు**

**పంచాయతీ ఎన్నికల్లో మధ్య వేలుపై సిరా చుక్క**

**నేడు హైకోర్టు తీర్పుపై అందరి దృష్టి**



2 లో..

# ఎగనామమేనా?

**కోట్లలో పేరుకపోతున్న మిల్లర్ల చార్జీలు**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో 100 కోట్ల బకాయిలు**

**ఆరేళ్లుగా నిలిచిన చెల్లింపులు**

**సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామంటున్న రైస్ మిల్లర్లు**

**ఎఫ్ సిఐ ఖాతాల్లోనే మూలుగుతున్న కోట్లాది రూపాయలు**

**సమస్యను పరిష్కరించాలంటూ కలెక్టర్, అదనపు కలెక్టర్లకు విన్నవించుకున్న మిల్లర్లు**

**భువనగిరి, ప్రభాతవార్త:**

ఏండ్లు గడిచిపోతున్న మిల్లర్ల కు దక్కాల్సిన మిల్లింగ్ చార్జీల చెల్లింపులకు అతి గతి లేకుండా పోయింది. అనేక సమస్యల సుడిగుండా నడుమ రైస్ మిల్లుల వ్యవస్థనే నమ్ముకొని తరతరాలుగా ఇండస్ట్రీని నిర్వహిస్తున్న కొంతమంది మిల్లర్లు నిజాయితీగా ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు సీఎంఆర్ ఎగుమతి చేస్తూనే ఉన్నారు. చేసిన కష్టానికి మిల్లర్ల కు దక్కాల్సిన మిల్లింగ్ చార్జీలు 201920 ఖరీఫ్ సీజర్ నుంచి చెల్లింపులు పూర్తిగా నిలిచిపోయాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 100 కోట్ల మిల్లింగ్ చార్జీల కింద బకాయిలు ప్రభుత్వం చెల్లింపులు చేయాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. ఏండ్లు గడిచిపోతున్నా, పాలకులు మారుతున్న మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలకు మాత్రం అడుగులు ముందుకు పడడం లేదు. దీంతో నిజాయితీగా రైస్ మిల్లులను నిర్వహించే యజమానులు దొరికిన చోట అప్పులు చేసి కాలం వెల్లదీస్తున్న దుస్థితి సైతం లేకపోలేదు.యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతన తెలంగాణ అభివృద్ధి కలలతో పాటు సాగుతున్న మరో కఠిన వాస్తవం వెలుగు చూస్తోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 100 కోట్ల రూపాయల వరకు రైస్ మిల్లర్ల బకాయిలు ఎఫ్‌సీఐ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)



2 లో..

**శాంతి భద్రతల విషయంలో రాజీలేదు**

**నేరాల నియంత్రణ కోసమే సీసీ కెమెరాల ఏర్పాటు**

**సంరక్షణ వలయంలో హుజూర్నగర్ నియోజకవర్గం**

**త్వరలో సబ్ డివిజన్‌గా హుజూర్నగర్**

**పరిశీలనలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్**

**జిల్లా ఎస్పీ నర్సింహ**

# ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యం

**హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 7, ప్రభాతవార్త**

ప్రజల సంరక్షణే ధ్యేయంగా జిల్లాలో పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం ఆయన హుజూర్నగర్ సర్కిల్, కార్యాలయాలను పరిశీలించారు. సర్కిల్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో రికార్డులను

# నల్లగొండలో.. దారుణం

**నల్గొండ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని ప్రేమ పేరుతో దారుణ హత్యకు గురైన సంఘటన మంగళవారం స్థానిక డైట్ కళాశాల సమీపంలో

**ఇంటర్ విద్యార్థిని హత్య..!**

**పోలీసు అదుపులో ప్రియుడు**



2వ పేజీలో..

# గుర్తింపు పొందిన పార్టీలకు గుర్తుల కేటాయింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

విషయమై ఏమి తీర్పు ఇవ్వనుందో ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వము జారీ చేసిన జీవో 9 పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్లో ఉండగా జీవో ఎలా జారీ చేస్తారని ప్రశ్న కోర్టు లేవనెత్తింది. నేడు ఈ అంశంపై స్పష్టత రానుంది. అంతా సవ్యంగా జరుగుతే ఈనెల తొమ్మిదిన ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేస్తుంది. లేనిపక్షంలో వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజకీయ పక్షాల నాయకులు, రాజకీయ విశ్లేషకులు కోర్టు తీర్పు పట్ల ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. కాగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42!! రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 పై సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయవద్దని కోర్టు పిటిషన్ను డిస్మిస్ చేసిన సంగతి తెలిసిందే. నేడు రాష్ట్ర హైకోర్టులో వచ్చే తీర్పును అనుసరించి అందుకు అనుగుణంగా సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అవకాశాలు లేకపోలేదు. రిజర్వేషన్ల వివరాలను వెబ్సైట్లో టీ పోల్లో నమోదు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇప్పటికే వార్డులు, గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల వారీగా ఓటర్ల జాబితాలను టీ పోల్ వెబ్సైట్ లో నమోదు చేశారు. ఎంపీడీవోలు వార్డుల, ఆర్డీవోలు సర్పంచుల, జెడ్పి సీఈవోలు ఎంపీటీసీ, జడ్పిటిసి రిజర్వేషన్లను పొందుపరచాలి. ఎంపీటీసీ, ఎంపిటిసి స్థానాల నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన సిబ్బందిని సామాగ్రిని సిద్ధం చేస్తున్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వెబ్ కాస్టింగ్ సౌకర్యాలకు అనువైన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ తదితర ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ పరిష్కారము, సందేహాల నివృత్తి, ఎన్నికల సంబంధిత సమాచారాన్ని వెల్లడించ డానికి రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో కాల్ సెంటర్ను ఏర్పాటు చేశారు. జడ్పిటిసి, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ నిరంతరంగా పనిచేస్తుంది. రాష్ట్రంలో నిర్వహించ నున్న స్థానిక సంస్థల ఎన్నికల నిమిత్తం పంచాయతీరాజ్ శాఖ రూ. 325 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు రూ. 150 కోట్లు, గ్రామ పంచాయతీలకు రూ. 175 కోట్లు విడుదల చేశారు. ఈ నిధులతో ఎన్నికల సామాగ్రి కొనుగోలు, వాహనాల అద్దె, ప్రయాణాలకు, కార్యాలయాలు నిర్వహణ శిక్షణ తదితర ఖర్చులకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. నోడల్ అధికారుల నియామకం కూడా పూర్తి చేశారు. ఇక నేడు హైకోర్టు తీర్పు వెలువడగానే అందుకు అనుగుణంగా ఎన్నికల సంఘం తమ కార్యక్రమాల ప్రక్రియను మరింత వేగవంతం చేయనుంది.

# ఎగనామమేనా..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖాతాల్లోనే చిక్కుకుపోయినట్లు సమాచారం. ఈ చెల్లింపులు ఆరేళ్లుగా నిలిచిపోవడం వల్ల మిల్లర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు .బ్యాంకులకు వడ్డీలతో పాటు, వేతనాలు, నిర్వహణ ఖర్చులు తీర్చలేని పరిస్థితులు వారికి ఎదురవుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2019 20 నుంచి మిల్లర్లకు సుమారుగా 35 లక్షల 12వేల 905 మెట్రిక్ ధాన్యాన్ని మిల్లులో దిగుమతి చేసుకొని సీఎంఆర్ రూపకంగా బియ్యాన్ని ఎగుమతి చేసినందుకుగాను ప్రభుత్వ నుంచి బిల్లింగ్ చార్జీల కింద సుమారుగా 100 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. వాస్తవంగా రా రైస్ కింద ధాన్యాన్ని దిగుమతి చేసుకొని బియ్యాన్ని సీఎంఆర్ గా మార్చి ఎగుమతి చేసినందుకు క్వింటాల్కు పది రూపాయల చొప్పున, బాయిల్డ్ ధాన్యాన్ని సీఎంఆర్ రూపకంగా బియ్యాన్ని ఎగుమతి చేసినందుకు క్వింటాలకు 20 రూపాయల చొప్పున మిల్లింగ్ చార్జీలు చెల్లించేలా మే 25 ,2023 న జీవో 11 కింద జూన్ 1, 2023న కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లేక నెంబర్ 2841 ద్వారా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఆరేళ్లు గడిచిపోతున్న పెండింగ్ బకాయిలపై అతిగతి లేకుండా పోయింది

**బకాయిల వివరాలు ఇలా ...**

పరిమిత చెల్లింపులే చేసిన ఎఫ్సీఐ ప్యాడీ సప్లై చేసిన మిల్లులకు చెల్లింపులు మాత్రం వాయిదా వేస్తూ వస్తోంది. మిల్లర్ల కు చెల్లించాల్సిన మిల్లింగ్ చార్జీలు చెల్లించడానికి సంబంధిత అధికారులు చెల్లింపులు చేయకపోవడంతో ఎఫ్ సిఐ నుంచి సివిల్ సప్లై కార్పొరేషన్ కు చేరాల్సిన కోట్లాది రూపాయలు చేరడం లేదు.సాధారణంగా రైతుల నుంచి ధాన్యం సేకరించిన తర్వాత, మిల్లర్లు దానిని రైస్గా మారుస్తారు. తరువాత ఈ రైస్ను ప్రభుత్వానికి, ముఖ్యంగా ఎఫ్సీఐకు సరఫరా చేస్తారు. అయితే, సరఫరా అనంతరం తక్షణ చెల్లింపులు రావాల్సిన చోట, అనేక సంవత్సరాలుగా చెల్లింపులు నిలిచిపోయాయి. ఎఫ్సీఐ దృష్టిలో ప్యాకింగ్, మిలింగ్, రవాణా, గోదాముల ఖర్చులపై వివాదాలు ఉన్నాయన్న మాట వినిపిస్తున్నా, మిల్లర్ల వాదన వేరే.

**మిల్లర్ల వేదన ...**

రైస్ మిల్లింగ్ అసోసియేషన్ నేతలు ఇప్పటికే జిల్లాలోని కలెక్టర్, అదనపు కలెక్టర్లకు పలు వినతిపత్రాలు సమర్పించారు. బకాయిలపై విచారణ జరిపి తక్షణమే చెల్లింపులు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. బ్యాంకు వడ్డీలు, మిషన్ నిర్వహణ, కార్మికుల వేతనాలు అన్నీ మమ్మల్ని నొక్కేస్తున్నాయని, ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని పలువురు మిల్లర్లు వాపోతున్నారు. మిల్లర్ల సమాచారం మేరకు, తగిన చర్యలు తీసుకోకపోతే జిల్లా కేంద్రంలో భారీ ఆందోళనలకు దిగేందుకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి సమస్యలపై చర్చ జరుగుతోంది. పరిష్కారం ఎప్పుడు..?ప్రస్తుతం జిల్లా యంత్రాంగం మిల్లర్ల విన్నపాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే రాష్ట్ర స్థాయి లేదా కేంద్ర స్థాయిలోని ఎఫ్సీఐ సంబంధిత అధికారుల మధ్య సమన్వయం లోపించినందునే సమస్య పరిష్కారమయ్యేలా కనిపించడంలేదు. బ్యాంకు వడ్డీలు, నిలిచిన చెల్లింపులు, ప్రభుత్వ విభాగాల నిరక్ష ్యల్లి , ఇవన్నీ కలిసిపోతే, ఈ పరిశ్రమకు ఇంతకన్నా పెద్ద సంక్షోభం మరొకటి ఉండదు. మిల్లర్ల ఆరోపణలన్నీ పరిశీలించి, పారదర్శకతతో స్పందించాల్సిన అవసరం అధికారులదే. లేకపోతే భవిష్యత్లో ధాన్యం సేకరణ, సరఫరా వ్యవస్థే ప్రమాదంలో పడే అవకాశం ఉంది.


**జిల్లాలో ధాన్యం జరిగింది ఇలా...**

2018 19 ఖరీఫ్ సీజన్ లో 1,69,499.528 మెట్రిక్ టన్నుధాన్యం, అదే రబీ సీజన్లో 2048 45.840 మెట్రిక్ టన్నుల ధాన్యం, 2019 20 ఖరీఫ్ సీజన్ లో1,89,822.120 మెట్రిక్ టన్నుల ధాన్యం అదే రబీసీజన్ లో 318346.880 మెట్రిక్ టన్నుల ధాన్యం, 2020. 21 ఖరీఫ్ సీజన్ లో 202668.160 మెట్రిక్టన్నుల ధాన్యం, అదే రబీ సీజన్ లో 423622.1160 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేసినట్లుఅధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే 202122 ఖరీఫ్ సీజన్ లో 283054. 160 మెట్రిక్ టన్నులధాన్యం, అదే రబీ సీజన్ లో రెల్ 205451..440మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. 202223ఖరీఫ్ సీజన్ లో 283133.240 మెట్రిక్ టన్నుదాన్యం, రబీ సీజన్ లో 404349.400మెట్రిక్టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. 2023 24 ఖరీఫ్ సీజన్ లో 265197.240 మెట్రిక్ టన్నుల దాన్యంఖరీదు చేయగా అదే రబీ సీజన్ లో 351655.280మెట్రిక్ దాన్యం ఖరీదు చేశారు అదే 2024 25 ఖరీఫ్ సీజన్ లో 210876.960 మెట్రిక్ టన్నుల ధాన్యం,రబీ సీజన్ లో 374728.800 మెట్రిక్ టన్నులధాన్యాన్ని ఖరీదు చేసినట్లు అధికారుల రికార్డులువెల్లడిస్తున్నాయి. ఇందుగాను మిల్లర్ల కు మిల్లింగ్ చార్జీల కింద సుమారుగా 100 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తుంది.

# నల్గొండలో దారుణం..

**(మొదటి పేజీ తరువాయి..)**

చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఓ బాలిక (17) కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. ఈ క్రమంలో మండలంలోని గుట్టకింది అన్నారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కృష్ణ గౌడ్ తో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది. సుమారు ఆరు నెలలుగా వీరు ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో బాలికను గడ్డం కృష్ణ గౌడ్ మిత్రుడు



ఆటో డ్రైవర్ కిరాయి ఉంటున్న రూమ్ లోకి తీసుకువెళ్లగా ఇరువురి మధ్య ఘర్షణ జరిగగా బాలికను కృష్ణ గౌడ్ హత్య చేసి డైట్ కళాశాల సమీపంలో పడేసినట్లు తెలిపారు.

బాలికపై లైంగిక దాడి జరిపి హత్య చేశారని బంధువులు ఆరోపిస్తున్నారు. కాగా సంఘటన స్థలాన్ని నల్గొండ డిఎస్పి శివరామిరెడ్డి, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు కృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.



# ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు భరోసా కలిగించేందుకు లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. గత ఏడాదిగా పోలీసులు ప్రజలకు ఎలాంటి సర్వీసును అందిస్తున్నారు, ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తున్నారా, కేసులు నమోదైన అనంతరం వాటి విచారణ వేగవంతంగా చేస్తున్నారా అనే విషయాలపై ఆయన ఆరా తీశారు. రౌడీ షీటర్ల, గంజాయి బ్యాచిలర్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఎలా ఉంది, దొంగతనాలు,రోడ్డు ప్రమాదాలు అక్రమ రవాణా పై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు అనే విషయాలపై కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు ఉన్న కారణంగా అక్రమ రవాణా పై నిశితంగా పరిశీలన ఉంటుందని ఆయన తెలిపారు. వచ్చే ఏడాది మొత్తం ఎలాంటి లక్ష్యాలను పూర్తి చేయాలో నిర్దేశించినట్లు తెలిపారు. పోలీస్ బీట్లు, పెట్రోలింగ్ ప్రజలకు భరోసా కలిగించే విషయంలో చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. సైబర్ క్రైమ్ యువత, విద్యార్థులకు, గంజాయి వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించడంలో పోలీస్ పాత్ర ఎలా ఉండాలి అనేదానిపై ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటైన హుజూర్నగర్లో సబ్ పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేసే అవకాశం ఉందని దీనికి సంబంధించిన పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందించామని త్వరలో సబ్ డివిజన్ ఏర్పాటుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. దీంతోపాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు విషయం కూడా పరిశీలనలో ఉందని తెలిపారు. తెలిపారు పట్టణీకరణ పై, ట్రాఫిక్ విషయాలపై ప్రజలకు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ విషయంలో పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఇటీవల ఏటీఎం లో జరిగిన దొంగతనం విషయమై మాట్లాడుతూ ఇది అంతర్రాష్ట్ర దొంగల పని అని గుర్తించడం జరిగిందని తెలిపారు. దొంగతనానికి పాల్పడ్డ వారిని గుర్తించడం కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూడా వచ్చినట్లు తెలిపారు. అక్కడ మన ప్రత్యేక బృందాలు ఇన్ ఫార్మర్స్ ఏర్పాటు చేసుకుని దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా జరిగిన మరికొన్ని దొంగతనాల విషయంలో జరిగిన సంఘటన ఆధారంగా అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తూ విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. పోలీసు భద్రత ప్రజల సంరక్షణ దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గాన్ని సీసీ కెమెరాలు వలయంలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలలో 150 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేరం చేసిన వారు తప్పించుకునే వీలు లేకుండా ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని జిల్లా ఎస్పీ కార్యాలయం డిజిపి కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సిసి కెమెరా 100 మంది నేత్రాలతో సమానమని తెలిపారు. అసాంఘిక కార్యాపలాపాలకు, నేరాలకు, అక్రమ రవాణాకు పాల్పడే వారిని సిసి కెమెరాలు ద్వారా సులభంగా పట్టుకోవచ్చని తెలిపారు. నేరాలను అదుపు చేసే విషయంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, అటువంటి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం వ్యాపారస్తులు, ఉద్యోగులు, ప్రజలు బాధ్యతగా తమ వంతు సహకారాన్ని పోలీస్ శాఖకు అందించాలని ఆయన కోరారు. శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ రాజీపడకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలని హుజూర్నగర్ నియోజకవర్గ సర్కిల్ పరిధిలోని సిఐ, ఎస్ హెచ్ ఓ లకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయం ఆవరణలో జిల్లా ఎస్పీ నరసింహ మొక్కను నాటారు. అనంతరం సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే విషయాన్ని ఆయన తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది కొంతమందితో ఆయన మాట్లాడారు. పోలీస్ కవాతును, పోలీస్ పరికరాలను, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. కార్యక్రమంలో హుజూర్నగర్ సిఐ చరమందరాజు, హుజూర్నగర్ పట్టణ ఎస్ఐ బండి మోహన్, గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి, పాలకవీడు ఎస్ ఐ లు చలి కంటి నరేష్, రవీందర్ నాయక్, బాబు, కోటేష్, ఏ ఎస్ ఐ బలరాం రెడ్డి, చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 60 లక్షల విలువైన I క్వింటా 20 కేజీల గంజాయి సీజ్

**ముగ్గురు అంతరాష్ట్ర నింధితుల అరెస్ట్. గంజాయి రవాణా, సరఫరా, అమ్మకం, వినియోగం నేరం. ఎస్పి నరసింహ.**

**సూర్యాపేట, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యలయంనంధు,నిర్వహించిన విలేకరుల సమావేశం నంధు , అరెస్ట్ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ. ఈ సందర్భంగా, మాట్లాడుతూ. జిల్లాలో ఎంజాయ్ రవాణా సరఫరా వినియోగము అమ్మకాలపై జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన నిగా ఉంచి దీని నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నాము. జిల్లాలో,విస్తృతమైనపోలీసుతనిఖీలు,నిర్వహిస్తునా ౦ం. గత నెల 23వ తేదీన కోదాడ పట్టణ పరిధి జాతీయ రహదారి వెంబడి సుమారు 110 కేజీల గంజాయిని గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారు దీనిని గుర్తించిన కోదాడ పట్టణ పోలీసులు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. ఈ దర్యాప్తులో భాగంగా నిందితులను గుర్తించడం కోసం 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది, సాంకేతిక ఆధారాలు, సిసి ఫ్యుటేజి, నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రోజున కోదాడ పట్టణ పోలీసులు పట్టణ పరిధి జాతీయ రహదారిపై కట్టకొమ్ముగూడెం ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసును గమనించి అనుమానాస్పదంగా పారిపోతున్న కారును వెంబడించి పట్టుబడి చేయడం జరిగినది. ఇందులో ఏ 1 కణం రమేష్ ఉండగా అతని వద్ద 10 కేజీల గంజాయిని, స్వాధీన పర్చుకోవడం జరిగినది, ఇతని ఒప్పుకోలు ప్రకారం ఏ 2 నిందితుడు చాపల అశోక్, ఏ 3 చాపల ఎరకమ్మ లను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేయగా గత నెలలో కోదాడ పట్టణ పరిధిలో 110 కేజీ ల గంజాయిని వదిలేసి వెళ్లినట్లు ఒప్పుకున్నారు. జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నందున దొరుకుతామనే భయంతో పడివేసి పారిపోయినట్లు ఒప్పుకున్నారు. నిందితులు, ఎ1.కణం రమేష్,ఎ2.చాపల అశోక్,ఏ3.చాపల ఎరకమ్మ అలియాస్ రోహిణి, లు,హైద్రాబాద్ కు చెందిన నేరస్తుడు ఎ1 నింధితుడు కణం రమేష్ నిత్య అన్నదానములు కలిగిన ఆశ్రమాలకు బియ్యం సప్లై చేసుకుంటూ వ్యాపారం చేసేవాడు, వారి పథకం విఫలం కావటంతో కొన్ని రోజులు వేచి చూసి తేదీ 05.10.2025 రోజు రాత్రి ఏ2 మరల 10 కేజీ గంజాయి ఒడిశా నుండి తీసుకు రాగా ఎ 1 తేదీ 06.10.2025 రోజు ఉదయం 10.00 గంటలకు అట్టి గంజాయిని తన కారులో వేసుకొని అమ్ముటకు విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళుతుండగా మార్గ మధ్యలో కోదాడ పట్టణ శివారు లోని కట్టకొమ్ముగూడెం ఎక్స్ రోడ్ దగ్గర పోలీస్ వారు వాహనాలు తనిఖీలు చేస్తుండగా పోలీసు వారిని చూసి కారును వేగంగా నడపగా పోలీసు వారు వెంబడించి పట్టుబడి చేసి అతని వద్ద ఉన్న 10 కేజీలు గంజాయిని మరియు 6 సెల్ ఫోన్లు ఒక కారు,స్వాదీనపరుచుకొని, ఏ1 యొక్క ఒప్పుకోలు తర్వాత విజయవాడలో ఏ2, ఏ3 లను పట్టుబడి చేసి వారి వద్ద రెండు ఫోన్లు స్వాదీనం చేసుకొని విచారించగా సదరు నిందితులను, న్యాయస్థానంనందు హాజరు పరుస్తామని తెలిపారు.ఇట్టి కేసు త్వరితగతంగా ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ శివ శంకర్, సిసిఎస్ ఎస్సై హరిక్రిష్ణ, కోదాడపట్టణ ఎస్సై, హనుమనాయక్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్ యన్. యల్లారెడ్డి, జి.సతీష్, యం. వెంకటేశ్వరులు, కె.రాంబాబు, ఎస్కే. ఫరీద్ సిబ్బంది, ఐటె కోర్ స్టాఫ్ ను ఎస్పీ కె. నర్సింహా రివార్డ్ తో అభినందించారు.

# అంగరంగ వైభవంగా శ్రీవేణుగోపాల స్వామి కల్యాణోత్సవం







**చిట్యాల రూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :**
చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ మండపంలో శ్రీవేణుగోపాలస్వామి, రుక్మిణి, సత్యభామ ఉత్సవ మూర్తులను ఆసీనులను చేసి ఆలయ అర్చకుడు అక్కెనపల్లి బీష్మాచార్యులు, యాదగిరిగుట్ట దేవస్థానం మాజీ ప్రధానార్చకుడు నల్లందిహాల్ లక్ష్మీనరసింహాచార్యులు అర్చక బృందం ఆధ్వర్యంలో పండితుల వేదమంత్రోచ్ఛరణలు, బాజాభజంత్రీల మధ్య కల్యా ణాన్ని కనుల పండువగా జరిపించారు. ఆలయ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి ఆయన సతీమణి ఏఎంసీ చైర్పర్సన్ నర్రా వినోద దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వీరితో పాటు పలువురు కల్యాణంలో కూర్చున్నారు. నేత్రపర్వంగా సాగిన కల్యాణ క్రతువును వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారింది. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, వడి బియ్యం పోసి, వస్త్రాలు, కట్నకానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో పూర్ణాహుతి, ఉదయం ఆరాధన, నిత్య పూజా కార్యక్రమాలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు ఎంపీఎల్ కేఎంసీఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో అన్నసంతార్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీఎల్ పరిశ్రమ సీఈవో హితీష్ అగర్వాల్, విపి అజయ్ కుమార్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారికి అర్చకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ మాజీ సర్పంచులు బుర్రి రవీందర్ రెడ్డి, మేడబోయిన లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, గుత్తా శ్రీధర్ రెడ్డి, దామనూరి రమేష్, మధుకర్ రెడ్డి, తులసి, వేంపల్ల నరసింహ నాగమణి, ఎంపీఎల్ ప్రతినిధులు జోగారావు, డేవిడ్ రాజ్, వినయ్ రెడ్డి, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం.. కేసు నమోదు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 07 ప్రభాతవార్త :**
యువతి అదృశ్యమైన సంఘటన చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి సత్తిరెడ్డి కుమార్తె లావణ్య (33) సాఫ్ట్ వేర్ ఉద్యోగం మానేసి గత ఆరునెలలుగా ఇంటి వద్దే ఉంటుంది. ఈ నెల 6న ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఆమె బయటకు వెళ్ళిపోయింది. దీంతో కుమార్తె కనిపించకపోవడంతో ఆమెకు ఫోన్ చేశారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ అని రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువులు ఇళ్లల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తండ్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా సంతపేట గ్రామానికి చెందిన రవిచంద్ర అనే యువకుడిపై అనుమానం ఉందంటూ చిట్యాల పోలీస్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**భువనగిరి రూరల్ అక్టోబర్ 7**

**ప్రభాతవార్త :**



భువనగిరి మండలం రాయగిరి మల్లన్న గుడి సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ మార్చురికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన వేల్పుగొండ కొమరయ్య (తండ్రి రామయ్య) గత రెండు సంవత్సరాలుగా మానసిక స్థితి సరిగా లేక ఇంటి నుండి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యుల సమాచారంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

# కుమ్మర సంఘం ఉపాధ్యక్షుడిగా బోనంకూర



**బొమ్మలరామారం ప్రభాతవార్త అక్టోబర్ 7:** యాదాద్రి భువనగిరి జిల్లా శాలివాహన సంఘం ఉపాధ్యక్షుడిగా బొమ్మలరామారం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బోనం కూర మల్లేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బోనం కూర మల్లేష్ మాట్లాడుతూ కుమ్మరుల ఆర్థిక రాజకీయ పరంగా రాజకీయపరంగా ఎదుగుదల కోసం ఎంతగానో కృషి చేస్తానని తన ఎన్నిక కోసం కృషిచేసిన మండల పార్టీ అధ్యక్షులు బేతాళ శ్రీనివాస్ కు మండల కార్యకర్తలకు ప్రత్యేక ప్రజలు తెలిపారు సంఘాల కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు....

# నేరాలు-దారుణాలు

## మైనర్ బాలికపై అత్యాచారం,హత్య

**ఘటన స్థలం పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**



**నల్గొండ టౌన్ అక్టోబర్ 07, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సందర్శించి, హత్య సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితుడు గడ్డం కృష్ణపై రేప్ మరియు పోక్సో కేసు నమోదు చేసి ఇంకా ఎవరెవరున్నారు అనే కోణంలో టూ టౌన్ పోలీసులు విచారిస్తున్నారు. పూర్తి ఆధారాలు సాక్ష్యాలు సేకరించి నిందితులకు త్వరగా సరైన శిక్ష పడే విధంగా కృషి చేస్తామన్న జిల్లా ఎస్పీ తెలిపారు.ఆడపిల్లలపై అఘాయిత్యాలు, హత్యాచారాలకు, హత్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## పట్టపగలే దొంగల బీభత్సం

**చందంపేట ప్రభాత వార్త అక్టోబర్ 7**



చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో ఈరోజు ఉదయం 9 గంటల నుండి 11 గంటల మధ్యలో జూలూరు మహేష్ తండ్రి కృష్ణయ్య ఇంట్లో దొంగతనం జరిగింది ఇట్టి దొంగతనం జరిగిన ఇంట్లో బంగారు ఆభరణాలు 4 తులాల వెండి 75 తులాలు 60 వేల నగదు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలిచ్చారని ఇంటి యజమాని మహేష్ తెలియజేశారు ఈ ఫిర్యాదు మేరకు సీఐ బీసన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని డాగ్ స్కాడ్.క్లోజ్ టీం ఫింగర్ ప్రింట్ ద్వారా సేకరిస్తామని తెలిపారు చందంపేట ఎస్సై లోకేష్ ఉత్తర పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు

## మహిళా కండక్టర్ ఇంట్లో చోరీ



**మిర్యాలగూడ. అక్టోబర్ 7 ప్రభాత వార్త** ఆర్టీసీ విధులకు వెళ్లిన మహిళా కండక్టర్ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మంగళవారం వెలుగు లోకి వచ్చింది. బాధితురాలు చామల పార్వతమ్మ తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణంలోని విద్యానగర్లో నివాసం ఉంటూ ఆర్టీసీ కండక్టర్ గా పనిచేస్తున్న తాను సోమవారం ఉదయం విధులకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగుల గొట్టి ఉందన్నారు. దీంతో అనుమానం వచ్చి వెనుక తలుపు గుండా ఇంట్లో కి వెళ్లి చూడగా బీరువా తెరిచి అందులోని చీరలు బట్టలు చిందర వందరగా పడవేసిన దొంగలు బీరువాలో దాచి ఉంచిన రూ. 85 వేల నగదుతో పాటు 5.50 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్ళినట్లు పేర్కొంది. దొంగతనం జరిగిన ఇంటిని వన్ టౌన్ సిఐ నాగభూషణరావు, ఎస్ఐ సైదిరెడ్డిలతో పాటు క్లూస్ టీం సభ్యులు పరిశీలించి ఆధారాలు సేకరించారు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కొనసాగుతున్న పంటల సర్వే 25 లోపు పూర్తిచేసేలా చర్యలు

*నడిగూడెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:* జిల్లావ్యాప్తంగా పంటల సాగు సర్వే కొనసాగుతుంది. సెప్టెంబర్ 1న వ్యవసాయ శాఖ అధికారులు ఈ సర్వేను ప్రారంభించారు. ఈనెల 25 లోపు సర్వే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో డిజిటల్ సర్వే చేపట్టారు. ఇప్పటివరకు 65 నుండి 70!! వరకు సర్వే పూర్తి అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఈనెల 25 లోపు మిగిలిన పంటల సర్వే పూర్తిచేసేందుకు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. సర్వే పూర్తి కాగానే జాబితాలను గ్రామపంచాయతీలలో ప్రదర్శించి రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తారు. తప్పులు ఉంటే సరిచేసి తుది జాబితాలను ఈనెల 28న ప్రభుత్వానికి పంపుతారు. జిల్లాలో 2.81 లక్షల మంది రైతులు ఉన్నారు. 82 క్లస్టర్లు ఉన్నాయి. 6.17 లక్షల ఎకరాల్లో పంటల సాగు చేశారు. ఇప్పటివరకు 4 లక్షల వరకు పంటల నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. రానున్న మూడేళ్లలో దేశవ్యాప్తంగా అన్ని వ్యవసాయ కమతాలను పంటల సాగు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి వివరాలను శాటిలైట్ కు అనుసంధానం చేయాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వము డిజిటల్ సర్వే చేయాలని ఆదేశించింది. మొబైల్ యాప్ తో క్లస్టర్ పరిధిలోని ప్రతి ఏ ఈ ఓ 2000 ఎకరాలు, మహిళా ఏఈవోలు 1800 ఎకరాలు ఈ సంవత్సరము నమోదు చేయాల్సి ఉంటుంది. సర్వే నెంబర్లతో సహా పంటల సాగు నమోదు చేస్తున్నారు. పంటలన్నింటినీ సర్వే నెంబర్ల ఆధారంగా నమోదు చేస్తారు. వరి పంటలకు సంబంధించి రకాలను కూడా నమోదు చేస్తారు. పట్టాదారు పాసుపుస్తకం లేని భూముల్లో సాగు రైతుల వివరాలను ఆధార్ వివరాలను పరిగణలోకి తీసుకొని యాప్ లో నమోదు చేస్తారు. జిల్లాలో వరి, పత్తి, కంది, పెసర, వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి, చెరకు, ఆయిల్ ఫామ్, పండ్లు, కూరగాయలు తదితర పంటలు కలుపుకొని 6.17 లక్షల ఎకరాల్లో సాగు చేయగా నమోదు చేస్తున్నారు.. పంటల నమోదు డిజిటల్ సర్వేతో చేపట్టడం ద్వారా రైతులకు ప్రయోజనాలు కలుగుతాయని అధికారులు అంటున్నారు. సంక్షేమ పథకాల అమలులో దీనిని ప్రామాణికంగా తీసుకుంటారని పేర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పరిహారము పొందేందుకు ఉపయోగపడతాయన్నారు. రైతులు కూడా పంటల వివరాల నమోదును సర్వే నెంబర్లు ఆధారంగా చేయిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది వివిధ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ పంటల సర్వే నమోదు కొనసాగిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసొచ్చే శక్తులతో పని చేస్తాం

*మునగాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త* : స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసొచ్చే శక్తులతో పనిచేస్తామని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మల్లు. నాగార్జున్ రెడ్డి అన్నారు .మంగళవారం సిపిఐఎం మండల కమిటీ సమావేశం సిపిఐ ఎం పార్టీ సీనియర్ నాయకులు చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నీతి నిజాయితీగా పనిచేసే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపర్చి గెలిపించాలని అన్నారు. బీసీలకు 42 శాతం



రిజర్వేషన్లు కల్పించాలనే యోచనను సిపిఐఎం స్వాగతిస్తుందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగ హక్కులను బిజెపి హరిస్తోందని ఈ స్థానిక సంస్థల ఎన్నికలో బిజెపిని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి. రాములు, మండల కార్యదర్శి బుర్రి. శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె విజయలక్ష్మి ్ర, షేక్. సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు వీ. వెంకన్న, డి .స్టాలిన్ రెడ్డి, ఎస్. పిచ్చయ్య, బి. ఉపేందర్, జె. కొండారెడ్డి, డి. జ్యోతి, వెంకట కోటమ్మ, బ్రహ్మం, ఎం. గోపయ్య, ఎస్ .నరసయ్య, మల్లారెడ్డి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ముసుగులో నకిలీ దగ్గు మందులా..?

## వైద్యుల పర్యవేక్షణలోనే వాడుతున్నారా...? ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారా...? జనరక్ పేరుతో అడ్డగోలుగా మార్కెట్లోకి వస్తున్న పలు కంపెనీల దగ్గు, తదితర మందులు...?

*కొణిజర్ల అక్టోబర్ 07 ప్రభాత వార్త:* వైద్యో నారాయణ హరి అనే వాస్తవ నానుడి నేటికీ సాక్షాత్వమే.. కానీ ఏ వైద్యుడైనా రోగికి వైద్యం చేయాలంటే ఆయా జబ్బులకు తగ్గట్లు నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న మందులు ఉండడం అత్యావశ్యకమే. ఐనా కొందరు స్వలాభకాంక్షతో అడ్డదారుల్లో ప్రవేశించి ఫార్మా కంపెనీలు పెట్టి జనరిక్ మందుల పేరుతో నాణ్యత ముసుగులో నకిలీ దగ్గు, తదితర మందులు తయారు చేసి, దేశ, రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూటర్లు, మెడికల్ షాపుల మాయాజాలంతో కుమ్మక్కై విచ్చలవిడిగా పంపిణీ చేస్తూ, డ్రగ్స్ కంట్రోల్ నిబంధనలను కూడా ఉల్లంఘించి నచ్చిన రేటుకి అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ నిత్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయనడంలో సందేహం లేని మిలియన్ దాలర్ల ప్రశ్నగా.. మన దేశంలోనే బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో దగ్గు మందు సేవించి సుమారు 8మంది చిన్నారులు మృత్యువాత పడ్డ ఘటనలే ప్రత్యక్ష సాక్ష ్యం. కాగాఇటువంటి



తరహా మందులు మన తెలంగాణ రాష్ట్రంలో కూడా చాలామనీ అవుతున్నయన్న సందేహం ప్రజల్లో లేకపోలేదు. కొన్ని ఫార్మా కంపెనీల పలు రకాల దగ్గు మందులుతోపాటు, ఇతర మందులు జనరిక్ పేరుతో డిస్ట్రిబ్యూటర్ల నుండి, మెడికల్ షాపుల ద్వారా పంపిణీ చేయబడుతున్నాయనే అనుమానం. కాగా ఇట్టి మందుల ధరలు చాలా స్వల్పమే అయినా, మెడికల్ యాజమాన్యాలు స్వలాభిపేక్షకాంక్షతో ఇస్టారీతిధరలతో, డాక్టర్ చీటీ ఉన్నా లేకున్నా నచ్చినట్లు మందులు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారనేది ప్రజల వాస్తవ విమర్శ. ఇట్టి మందుల నాణ్యత ప్రమాణాలు, దరలు తదితర విషయాలపై ఎప్పటికప్పుడు ఆయా రాష్ట్రాల, జిల్లాల పరిధిలో గల డ్రగ్ కంట్రోల్ అధికారులు భాద్యతతో నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నా కానీ కొన్ని కంపెనీలు అడ్డదారుల్లో ప్రవేశించి కొందరు మాయా డిస్ట్రిబ్యూటర్లతో కుమ్మక్కై డ్రగ్ కంట్రోల్ అధికారులను సైతం కన్నుగప్పి మరీ, కొందరు మెడికల్ షాపులతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకొని ,ఇష్టంమొచ్చినట్లు మందులు అమ్మి సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వాస్తవానికి కొన్ని రకాల దగ్గు మందులు నిజంగా పని చేస్తాయా లేదా ప్రజల ప్రాణాలు తీస్తాయా అనే సందేహ భయం ప్రజలను వెంటాడుతున్న వాస్తవ దుస్థితి. ఇటు ప్రజలు తమ తమ జబ్బులకు వాడుతున్న మందులు వైద్యులు సలహా, సూచన, ప ర్య వే క్ష ణ లో నే వాడుతున్నారా అంటే నలభై శాతం మంది ప్రజలు వైద్యులను సంప్రదించకుండా నేరుగా మెడికల్ షాపుల దగ్గరికి వెళ్లి జలుబు, జ్వరం, దగ్గు వస్తుందని మందులు కొనుక్కొని వాడుకొని ప్రాణాలు మీదకి తెచ్చుకోవడం పరిపాటుగా మారింది అనడానికి ప్రత్యక్ష ఉదాహరణ సాక్ష ్యం జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న కొణిజర్ల మండలంలోనే ముగ్గురు డెంగ్యూ లక్షణాలు బారిన పడి, వైద్యులను సంప్రదించకుండా సొంత వైద్యం చేసుకోవడంతో అదే జ్వరం తీవ్రమై హాస్పిటల్కెళ్ళి వైద్య చికిత్స తీసుకున్నా కూడా పరిస్థితి చేయి దాటి ప్రాణాలు పోగొట్టుకున్నారనేది సత్య విమర్శ. ఇలాంటి ఘటనలు దేశంలో కోకొల్లలు.. మరి కొన్ని సందర్భాల్లో వైద్యుల పర్యవేక్షణ లోనే వైద్య చికిత్స చేఇంచుకున్నా కూడా నకిలీ మందులతో ప్రాణాలు పోతున్నాయనే ప్రజల వాదనా లేకపోలేదు. ప్రజలు కూడా మందులు వాడే విషయంలో పతప్పనిసరిగా వైద్యుల సూచన, సలహాలు పాటించి ప్రత్యేక అవగాహన, భాద్యత గుర్తెరిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచన. కావున సంబంధిత డ్రగ్ కంట్రోల్ అధికారులు నకిలీ మందులు మార్కెట్లోకి రాకుండా ఫార్మా కంపెనీలపై కొరడా ఘులిపించి నియంత్రించి, వైద్యులు రాసిన మందులు చిట్టిలు లేకుండా మెడికల్ షాపుల్లో మందులు అమ్మకుండా ప్రత్యేక చెర్యలు చేపట్టి, ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.




# యూరియా కోసం రైతుల వెతలు

*నడిగూడెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:*



యూరియా కోసం రైతుల వెతలు తప్పడం లేదు. వానాకాలం సీజన్ ప్రారంభమై మూడు మాసాలు గడిచిన యూరియా కోసం రైతులు ఎగబడుతున్నారు. కొరత మాత్రం తీరడం లేదు. లోడ్ వచ్చిన రెండు మూడు గంటల్లోపే యూరియా రైతులకు పంపిణీ చేస్తున్నారు. మంగళవారం నడిగూడెం రైతు వేదిక ముందు యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా యూరియా ఇచ్చి పంపారు. గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. పోలీసు బందోబస్తు నడుమ యూరియా పంపిణీ చేశారు. ఎస్సై అజయ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేసి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్, సిబ్బంది తదితరులు రైతులకు టోకెన్లు ఇచ్చి యూరియా అందజేశారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు చర్యలు పంపిణీకి సిద్ధంగా అభ్యాస దీపికలు

*నడిగూడెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:* పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ విద్యా సంవత్సరం ఆగస్టులోనే ప్రత్యేక తరగతుల నిర్వహణ ప్రారంభించింది. ప్రస్తుతము ఒక పూట గంటసేపు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. నవంబర్ నుండి రెండవ పూట కూడా గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. అందులో భాగంగానే పదవ తరగతిలో ఈ విద్యా సంవత్సరం మంచి ఫలితాలను సాధించేందుకు గాను విద్యార్థులకు అభ్యాస దీపికలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పంపిణీకి వీటిని సిద్ధంగా ఉంచారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అభ్యాస దీపికలను జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గోదాంలో నిల్వ ఉంచారు. దసరా సెలవులకు ముందే ఈ దీపికలు వచ్చాయి. ఒకటి రెండు రోజుల్లో ఆయా మండలాల్లోని విద్యాశాఖ అధికారులకు అప్పగించనున్నారు. జిల్లాలో 188 ఉన్నత పాఠశాలలు, 9 మోడల్ స్కూల్స్, 18 కస్తూరిబా బాలికల విద్యాలయాలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులందరికీ అభ్యాస దీపికలు అందజేయనున్నారు. గణితం, జీవశాస్త్రం, భౌతిక రసాయనిక శాస్త్రం, సాంఘిక శాస్త్రాలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల్లో అభ్యాస దీపికలను రూపొందించారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వము ఈ అభ్యాస దీపికలను తయారు చేయించింది. ఒక్కొక్క అబ్యాస దీపిక సుమారు 50 నుంచి 60 పేజీలు ఉంది. లఘు, వ్యాస రూప, బహుళైచ్చిక ప్రశ్నలకు జవాబులతో వాటిని రూపొందించారు. ఈ అభ్యాస దీపికలను చదవడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. పరీక్షల్లో అధిక మార్కులు సాధించే అవకాశం కలుగుతుంది. వీటిని ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తిస్థాయిలో సబ్జెక్టుల వారీగా వివరించి అభ్యాస దీపికలను సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోనున్నారు.

# పిల్లల సంరక్షణ దత్తత పై అవగాహన

*మునగాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త :*



పిల్లల సంరక్షణ దత్తత పై ఆశా కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని బాలరక్ష భవన్ సిబ్బంది మీరా, శ్రీలక్ష్మి ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో ఆశాలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ దత్తత కేసులు చాలా సీరియస్ అంశమని పట్టించుకోవడం లేదన్నారు, ఈ విషయంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఇలాంటి ఘటనల గురించి తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల వైద్యా అధికారి రవీందర్ , హెల్త్ సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్ క్షేత్రస్థాయి వైద్య శాఖ సిబ్బంది బాలరక్ష భవన్ సిబ్బంది పాల్గొన్నారు .

## గట్టుప్పల్ ఎంపీడీవో కార్యాలయంలో దుండగుడి హల్చల్

### కంప్యూటర్లు, మానిటర్లు, ప్రింటర్లు ధ్వంసం

**ఎంపీడీవో ఫిర్యాదు ఆధారంగా పోలీసుల అదుపులో నిందితుడు**

**స్థానికుల సమాచారంతో వెంటనే పోలీసుల దర్యాప్తు**




*గట్టుప్పల్ ప్రభాతవార్త 7*

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దుండగుడు హల్చల్ సృష్టించాడు. మంగళవారం జరిగిన ఈ ఘటనలో కార్యాలయంలోని కంప్యూటర్లు, మానిటర్లు, ప్రింటర్లు ధ్వంసమయ్యాయి. వివరాల్లోకి వెళ్తే, గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన గుండ్లపల్లి శ్రీశైలం (35), తండ్రి నారయ్య అనే వ్యక్తి అధికారుల పనికి ఆటంకం కలిగిస్తూ కార్యాలయంలోకి దూసుకెళ్లాడు.



అక్కడ ఉన్న పరికరాలను ధ్వంసం చేశాడు. సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగానే, ఎస్సై ఎం. సంజీవరెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. ఎంపీడీవో వసంత లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు గట్టుప్పల్ ఎస్సై తెలిపారు.

## మున్సిపల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

*చండూరు, 7అక్టోబర్, ప్రభాతవార్త:*



ఈ నెల 14,15 తేదీల్లో తుర్కయాంజల్‌లో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మహాసభల పోస్టర్‌ను చండూరు మండల కేంద్రంలో యూనియన్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లనుండి ఎంపిక చేయబడిన 350మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరవుతారని తెలిపారు.

రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు ఇచ్చిన హామీలు, సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా పరిష్కరించలేదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతన్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రమాదబీమా, క్యాజువల్ లీవ్స్, పర్మినెంట్‌కు నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యలపైచర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సీనియర్ నాయకులు ముగుదాల వెంకటేశం, చండూరు మండల కన్వీనర్ జెరిపోతుల ధనుంజయగౌడ్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బిపంగి నాగరాజు, ఇరిగి యాదయ్య, యూనియన్ జిల్లా నాయకులు కత్తుల సైదులు, ఇరిగి చంద్రమ్మ, రేణుక, కళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేట ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ.



*యాదగిరిగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవా*

పదవ తరగతి విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసిన



సందర్భంగా మాట్లాడారు. ప్రతి తరగతిలో ముఖ్యంగా పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పై మరింత శ్రద్ధ వహించాలని అన్నారు. తరగతి గదిలో విద్యాబోధనను ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల పక్కకు కూర్చుని ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భుజించి మెనూ ప్రకారం వంటలు వండుతున్నారా లేదా అనే విషయాన్ని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. రికార్డులను పరిశీలించారు. హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.

## పొన్నం అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ ప్రదర్శన

*యాదగిరిగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవా*



ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో మంగళవారం సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ నల్ల బ్యానర్ ప్రదర్శన తో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ మ్నారాయణ మాదిగ సమన్వయం చేశారు. నిరసన లో. ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ మ్ నారాయణ మాదిగ, బొట్టు ప్రభాకర్ మాదిగ, పూలేపాక అంబేద్కర్ మాదిగ, నరేష్ మాదిగ,, వెంకటేష్ మాదిగ పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు బానోతు లోక్య మృతి

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవా*

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న తండాకు చెందిన బానోతు లోక్య (95) అనారోగ్యంతో ఇంటివద్ద మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడికి భార్య అయిదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో నాలుగో కుమారుడు బానోతు రామకోటి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా సమితి సభ్యుడిగా క్రియాశీలకంగా కొనసాగు తున్నాడు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, బానోతు గడ్డ, పాల్తియా శ్రీను, రామ్మూర్తి , జగన్, శాఖ కార్యదర్శి ధరావత్ కృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా నాయకుడు మామిండ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజు, వైరా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకురాలు




## న్యాయ వ్యవస్థ పై మతోన్మాద దాడులను ఖండించాలి



*త్రిపురారం. ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి నాయకత్వంలో పనిచేస్తున్న ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలతో న్యాయవ్యవస్థ పై దాడి చేయడం శోచనీయమని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దైద శీను అన్నారు. మంగళవారం స్థానికంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై న్యాయవాది ముసుగులో ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్త దాడి చేయ ప్రయత్నించడా న్ని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు మతం పేరిట మతోన్మాదం ముసుగులో పలు దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల వెంకన్న, వంగూరు శీను, మధు, వెంకటేష్ తదితరులున్నారు.

## ఈ బ్రిడ్జిని దాటడం కత్తి మీద సామే . . వర్షాకాలంలో రోడ్డుపైకి వరద నీరు

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 7:*



సోమసముద్రం చెరువుకు సంబంధించిన అలుగు కింది భాగంలో ఉన్న పేరూరు మెయిన్ రోడ్డు పై ప్రయాణించాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా చెరువు నిండిపోయి అలుగు మీదుగా పక్కనే ఉన్న పేరూరు మెయిన్ రోడ్డుపై పెద్ద ఎత్తున వరద ప్రవహిస్తోంది. ఈ వర్షాకాలం సీజన్లో గత నెల రోజులుగా నాలుగు సార్లు రోడ్డును వరద ముంచెత్తడంతో ప్రయాణానికి తరచుగా ఆటంకం ఏర్పడుతుంది. దీనివల్ల పేరూరు మీదుగా హాలియా కు వెళ్లే సుమారు 10 గ్రామాల ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనివల్ల రాకపోకులకు తరచుగా అంతరాయం కలుగుతోందని వాహనదారులు వాపోతున్నారు. కొన్నిసార్లు అత్యవసర పరిస్థితుల్లో రోడ్డుపై నుంచి వరద నీరు పారుతున్నప్పటికీ వాహనాలు వెళుతుండడంతో వరద ఉధృతికి బ్రిడ్జి పై నుంచి కిందికి పడిపోయే పరిస్థితి ఉందని దానివల్ల ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితులు ఉన్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయించి చెరువుకు సంబంధించిన అలుగు మీదుగా పారే వరద నీరు రోడ్డుపై రాకుండా చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## ఘనంగా మహాత్మా వాల్మీకి జయంతి

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 7:*



హాలియా మున్సిపాలిటీ కార్యాల యంలోని మహాత్మ వాల్మీకి జయంతి కార్య క్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి మహాత్మ వాల్మీకి జీవితం, ఆలోచనలు, సమాజానికి చేసిన సేవలను స్మరించుతూ ఆయన చూపిన నైతిక మార్గదర్శకాలు మనందరికీ ప్రేమగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## బూరుగుపల్లి లో వారం నుండి నల్లాల ద్వారా మురికి నీరు..... దురద, అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు.

*రాజాపేట, అక్టోబర్ 7 ప్రభాతవా*



రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నల్లాల నుండి వారం రోజులుగా మురికి నీరు వస్తుందని దీంతో కొందరు ప్రజలు అనారోగ్యం దురద బారిన పడుతున్నారని గ్రామస్తులు చెప్పారు. మంగళవారం గ్రామస్తులు నల్లాల నుండి వచ్చిన నీటిని సేకరించి మీడియాకు చూపిస్తూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. మురికి దుర్వాసన నీరు నల్లాల ద్వారా రావడంతో తప్పని పరిస్థితుల్లో ప్రజలు వాడుతుండడంతో అనారోగ్యం, దురద బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, ఎంపిఓ, ఎంపీడీవోలకు తెలియ జేసినా సమస్య పరిష్కారం కాలేదని, సంబంధిత మిషన్ భగీరథ అధికా రులకు చెప్పిన అలాగే మురికి నీరు నెలల ద్వారా వస్తుందని చెప్పా రు. పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామంలోని ప్రజలు మరికొందరు కూడా అనారోగ్యం పాలవుతారని, ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉద్యమాల చరిత్రలో సీతారామయ్య పాత్ర మరువలేనిది



*గరిడేపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :*

కమ్యూనిస్టు ప్రజా ఉద్యమాల్లో మెదరమెట్ల సీతారామయ్య చెరగని ముద్ర వేశారని, ఉద్యమ చరిత్రలో ఆయన పాత్ర మరువలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆరేపల్లి శేఖర్ రావు అన్నారు. మండలంలోని వెలిదండ గ్రామంలో స్వర్గీయ మేదరమెట్ల సీతారామయ్య 28వ వర్ధంతి సభలో ఆయన మంగళవారం పాల్గొని మాట్లాడారు. మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టిన సీతారామయ్య ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణలో పీడిత ప్రజల విముక్తికై కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన ప్రజా సాహిద పోరాటంలో సీతారామయ్య కీలక పాత్ర పోషించాలని తెలిపారు. విప్లవం కోసం ప్రాణాలను త్రుణప్రాయంగా భావించి ప్రజల కోసం పనిచేసే లక్ష్యంతో ఆయన పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సీతారామయ్య గరిల్ల పోరాటాన్ని ఎంచుకున్నారని ఆ పోరాటంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని జైలుకు కూడా వెళ్లి అనంతరం కొంతకాలం రహస్య జీవితాన్ని గడిపారని తెలిపారు. పాత మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలక భూమిక పోషించారని, ఏ గ్రామంలో సమస్య వచ్చిన ఆయనే పరిష్కరించే వారిని తెలిపారు. సీతారామయ్య జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజల మధ్య మత ఘర్షణలకు అవకాశం కల్పిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశం విచ్ఛిన్న కోసం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల పేరుతో ప్రచారం సాగిస్తుందని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలమైన స్థానాల్లో పోటీ చేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం మేదరమెట్ల సీతారామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్ షేక్ యాకుబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఒట్టేపు సైదులు, నరసింహారావు, హుజూర్నగర్ మండల కార్యదర్శి పోషబోయిన హుస్సేన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, తుమ్మల సైదయ్య, దోసపాటి బిక్షం, షేక్ వలి, పఠాన్ మై బెల్లీ, బిక్షం, శ్రీను, శేఖర్, సుశీల, విద్యావేత్త పోటు రామారావు, వెలుగోరి బంగారయ్య, యానాల బిక్షమయ్య, ములకలపల్లి కాశయ్య, కమల, కిరణ్, గోపి, రాంబాబు, రామారావు, దేవాణిక్యం, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## దొడ్డా కృష్ణయ్య ధన్యజీవి

*తల్లాడ, అక్టోబర్ 07, ప్రభాతవార్త*

దివంగత దొడ్డా కృష్ణయ్య నిరంతరం పేద ప్రజల కోసం తపించారని, ఆయన మరణించి మూడు దశాబ్దాలు పూర్తైనా గ్రామంలో ఆదరణ తగ్గలేదని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండలంలోని అన్నారుగూడెంలో దివంగత దొడ్డా కృష్ణయ్య 32వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ దొడ్డా కృష్ణయ్య మరణించి 32 సంవత్సరాలు కావస్తున్నా ప్రజల మనసుల్లో

## జై గౌడ పట్టణ ఉపాధ్యక్షుడిగా హరికృష్ణ గౌడ్ నియామకం



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 7, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ పట్టణ జై గౌడ ఉపాధ్యక్షుడిగా కప్పల హరికృష్ణ గౌడ్ ను నియమించారు. జై గౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆదే శాల మేరకు సూర్యాపేట జిల్లా జై గౌడ ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు వల్లపుదాసు నాగరాజు గౌడ్ అధ్యక్షతన జై గౌడ పట్టణ ఉపా ధ్యక్షుడిగా కప్పల హరికృష్ణ గౌడ్ నియామ కం జరిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా జై గౌడ సహాయ కార్యదర్శి కొండా హరీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం కాబడి న పట్టణ ఉపాధ్యక్షుడు హరి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ జై గౌడ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయడం తో పాటు గౌడ సంక్షేమానికి కృషి చే స్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో భాగం గా పట్టణ సహాయ కార్యదర్శి గా బొడ్డు పృధ్వి గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మరికంటి రాంబాబు గౌడ్, బొడ్డు శేషు గౌడ్ లను నియమించడం జరిగింది.

## మా భూములు మాకే కావాలి...

*చింతపల్లి,7అక్టోబర్,ప్రభాతవార్త:*



శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టుల్లో భూముల కోల్పోయిన రైతులకు మా భూములు ఇవ్వవద్దని మంగళవారం వర్కాల గ్రామరైతులు తమ భూములలో నిరసన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వర్కాల గ్రామానికి చెందిన రైతులు సర్వే నెంబర్ 173లో 43మంది రైతులు కొన్ని దశాబ్దాలకాలంనుండి 45 ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అప్పటి ప్రభుత్వం రైతుల పేదరికాన్ని గుర్తించి అసైన్డ్ భూమికి పట్టాలు ఇవ్వడం జరిగిందని, అప్పటినుంచి భూమిని చదునుచేసి బోరుబావులను తవ్వించి సాగుకు యోగ్యంగా భూములను మార్చుకోవడానికి లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు వారు వివరించారు. లక్షల రూపాయల ఖర్చు అయినప్పటికీ భూమినే నమ్ముకుని సేద్యం చేస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. కాగా శివన్నగూడెం ప్రాజెక్టు నిర్మాణంలో భూముల కోల్పోయిన భూ నిర్వాసిత రైతులకు మా భూములను ప్రభుత్వం కేటాయించాలనుకోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం తీసుకునే ఈ నిర్ణయంవల్ల మా జీవితాలు తారుమారు అవుతాయని రైతులు ఆంధోళన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా భూమిని నమ్ముకుని సేద్యం చేస్తూ ఉన్న తమ జీవితాలు ప్రభుత్వ నిర్ణయంతో అంధకారంగా మారుతాయని వారు ఆవేధన చెందారు. ప్రభుత్వం స్పందించి మా పొట్ట కొట్టకుండా తమ నిర్ణయం మార్చుకొని, భూ నిర్వాసి తులకు మరోప్రాంతంలో భూమిని కేటాయించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## పేద ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

*గట్టుప్పల్ ప్రభాతవార్త 7*

గట్టుప్పల మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో సిపిఎం పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం తెలిపారు. మంగళవారం గట్టుప్పల మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి సీనియర్ నాయకుడు టి. గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ!!పేద ప్రజలకు ఎక్కడ సమస్య వచ్చినా, అక్కడ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించే శక్తి సిపిఎం కే ఉందని తెలిపారు. డబ్బు, మద్యం ఆశ చూపి ఓట్లు కొల్లగొట్టే నాయకుల వలలో ఇకపై ప్రజలు పడరని, పోరాటాల చరిత్ర కలిగిన ఎర్రజెండా అభ్యర్థులనే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఎర్రజెండా పోరాట చరిత్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలిచే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, సీనియర్ నాయకులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్, రావుల నరసింహ, పర్సబోని యాదగిరి, ఖమ్మం రాములు, పెద్దగాని నరసింహ, కర్నాటి వెంకటేశం పాల్గొన్నారు.




## అవకాశం ఇచ్చి ఆదరించి ఆశీర్వదించండి....

*చండూరు రూరల్,7అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు మండలంలోగల పడమటితాళ్ల, కోటయ్యగూడెం గ్రామపంచాయతీకి చెందిన కొటయ్యగూడెం గ్రామస్తుడైన గాలెంక పూజ రాంబాబు యువతకు పలు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సామాజికసేవ చేస్తూ, అందరి ఆదరాభిమానాలు పొందుతూ ఉన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు సహాయం చేస్తూ ,ప్రజల మనిషిగా పేరున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అనుచరుడిగా ఉంటూ బిఆర్ఎస్ కార్యక్రమాలు చేపడుతూ. పార్టీ ఆదేశానుసారం నడుచుకుంటూ ప్రజల మన్ననలు పొందిన గాలెంక పూజ రాంబాబు మాట్లాడుతూ పడమటితాళ్ల ,కోటయ్యగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే సర్పంచ్‌గా సేవ చేస్తానని అన్నారు. సర్పంచ్‌గా అవకాశం ఇస్తే తన సేవలను అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అందిస్తూ, మీలో ఒక్కడిగా ఉంటూ నిస్వార్థ ప్రజా సేవ మార్గంగా ప్రజల మనిషిగా ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.

## మనస్తాపంతో ఆశావర్కర్ ఆత్మహత్య

*చండూరు,7అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపల్‌లోగల అంగడిపేటకు చెందిన ఆశావర్కర్ బంధువుల వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంగడిపేటకు చెందిన ఆశావర్కర్ పెద్దబోయిన రేణుక బంధువుల వేధింపులతో మనస్తాపం చెంది పురుగులమందు తాగి చనిపోయినట్లు, మృతురాలి తల్లి పిల్లి మణెమ్మ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింగ్ వెంకన్న తెలిపారు.

## కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం...చెన్నయ్య

*చింతపల్లి,7అక్టోబర్,ప్రభాతవార్త:*



42శాతం బిసి బిల్లును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు బావండ్లపల్లి చెన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే హైకోర్టు తీర్పు కూడా బిసిలకు అనుకూలంగా రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జివో తేవడాన్ని స్వాగతిస్తూ, ఇదే బిల్లును రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొనసాగేవిదంగా అందరూ పాటుపడాలని కోరుకుంటూ, బిసిల అనుకూల బిల్లును అడ్డుకునేవాళ్లకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రకటనలో వెల్లడించారు.



# డిండి మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన







## ఆసుపత్రి తనిఖీ.. మిషన్ భగీరథ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సమీక్ష

**డిండి, అక్టోబర్ 7, ప్రభాతవార్త,** ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా దేవరకొండ డివిజన్, డిండి మండలం, కందుకూరు వాగులో మిషన్ భగీరథ పైప్ లైన్లు దెబ్బతినగా నీటి సరఫరా నిలిచిపోయిన గ్రామాలకు ప్రత్యా మ్నాయ పద్ధతిలో ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె కందుకూరు వాగులో దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్ స్థలాన్ని పరిశీలించారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులతో సమస్యను అడిగి తెలుసు కున్నారు. చందంపేట, దిండి మండలాలలోని 92 గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్ లైన్ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నదని , అందువల్ల చందంపేట, డిండి మండలాలలోని గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయిం దని, నీటి ప్రవాహం తగ్గిన వెంటనే పైపులైన్లను పునరుద్ధరిస్తామని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. వాగులో వరద నీరు తగ్గిన వెంటనే పైప్ లైన్లను పున రుద్ధరించాలని, అప్పటి వరకు ప్రజలు ఇబ్బందు లకు గురి కాకుండా తాగునీటి ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని దేవర కొండ ఆర్డిఓ ను ఆదేశించారు. పైప్ లైన్ ల మరమ్మతు, పున రుద్ధరణకు తీసుకునే సమయం, పై నుండి నీటి ప్రవాహం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డిండి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరికృష్ణతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు, సీజనల్ వ్యాధులు, ఓపి, తదితర వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తప్పని సరిగా వారి పరిధిలోని పాఠ శాలలను, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వ హించాలని ఆదేశించారు వైద్య ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది తక్కువగా ఉన్నారని, సిబ్బందిని కేటాయించాలని డాక్టర్ హరికృష్ణ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్న ముళ్ళపొదలు, చెట్లను తొలగించాలని ఎంపీడీవోను, తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పేషెంట్లతో మాట్లాడుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఐటిఐ ని సందర్శించి భవన నిర్మాణం, ఫ్లోరింగ్ పరిశీలించారు. లీకేజీలు కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను ఆదే శించారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, మిషన్ భగీరథఇంజనీరింగ్ అధికారులు లక్ష్మీ నారాయణ, మహమ్మద్ అక్తర్,నగేష్ తాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ ఎంపీడీవో ఎస్సై వెంకన్న తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రతి గీత కార్మికుడికి రెండు లక్షల రూపాయలు సబ్సిడీ రుణం అందించాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శిచౌగాని సీతారాములు.



**నకిరేకల్. ప్రభాతవార్త .అక్టోబర్ 7** మంగళవారం రోజు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నకిరేకల్ మండల నాలుగవ మండల మహాసభ నకిరేకల్ పట్టణం లోని శకుంతల ఫంక్షన్ హాల్ లో గుడుగుంట్ల బుచ్చిరాములు అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి గీతా కార్మికుడి కుటుంబా నికి రెండు లక్షల రూపాయల రుణం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నా యని వారి సంక్షేమానికి ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించి ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సబ్సిడీ రుణం అందించా లన్నారు అదేవిధంగా కల్లుగీత వృత్తి ప్రమాదకరమైనదని తెలిసిన కళ్ళుగీత వృత్తిని గీతా కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో కొనసాగిస్తున్నా రని అట్టి వృత్తికి ప్రభుత్వం రక్షణ కల్పించి ఆధునికరించి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చేపట్టాలని కోరారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో కల్లుగీత కార్మికులను ఎన్నికల్లో ఉపయోగించు కొని కార్మికుల సంక్షేమానికి పనిచేస్తలేవని గీతా కార్మికులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారన్నారు. జిల్లాలో వృత్తి చేస్తున్న కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం అందించాలని జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇస్తానన్న 4000 పెన్షన్ ఇవ్వాలని ప్రతి గీతా కార్మికుడికి మోటార్ సైకిలను అందించాలని అదేవిధంగా ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమిని కేటాయించి నీటి సౌకర్యం కల్పించాలని. అన్నారు ఈ మహాసభలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పామునుగుండ్ల అచ్చాలు సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల అంజయ్య ఎరుకల అంజయ్య తోపాటు వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు కల్లుగీతా కార్మికులు పాల్గొన్నారు. అనంతరం కల్లుగీతా కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా కొప్పుల అంజయ్య ప్రధాన కార్యదర్శిగా గుడు గుంట్ల బుచ్చి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మానసిక ఒత్తిడిని జయించాలి

### యస్.ఐ. ఎం.రవీందర్

**కట్టంగూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త,** నిత్య వ్యాయామంతో పాటు ప్రాణయామం, ధ్యానంతో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవిందర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పోలీసు స్టేషన్లో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్క్షాప్ ఆన్ స్ట్రెస్ ఫ్రీ వర్కింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పనులను ప్రణాళికబద్ధం చేయటంతో పని ఒత్తిడిని తగ్గిచుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరికి సమయానికి ఆహారం, సరిపడా విశ్రాంతి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాయిని శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఉపాధ్యాక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పి.రాములు, సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, రాపోలు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకన్న, పోలీసు సిబ్బంది మునాస సత్యనారాయణ, అనూష, శ్రీరాములు, ఆక్సల్అలీ, రాంమోహన్, సుధాకర్ ఉన్నారు.






# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా పోరాట సమితి అభ్యర్థులను గెలిపించండి.

### రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి



**నకిరేకల్. ప్రభాతవార్త .అక్టోబర్ ౦ 7** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా పోరాట సమితి అభ్యర్థులను గెలిపించి, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలని శిశిశి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు మంగళవారం రోజు నకిరేకల్లోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన శిశిశి నాయకత్వ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ తీళిళీ, తీరిశి అభ్యర్థులు ధన, అధికార ప్రభావంతోనే గెలవడం కోసం ప్రయత్నం చేస్తారని, నికరంగా నిస్వార్థంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న శిశిశి అధికార పార్టీల ధన ప్రవాహాన్ని అడ్డుకుని కృషిని సాగించాలని, వివిధ ప్రజా ఉద్యమాలలో, ప్రజా పోరాటాలలో అగ్రగామిగా ప్రజలకు నాయకత్వం వహిస్తున్న ఉద్యమకారులు పై పార్టీల ధన ప్రవాహాన్ని అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి డాక్టర్ పాల్వాయి వెంకటేశ్వర్లు . దుర్గం కాంతయ్య, మేడి సైదులు, జిల్లా శేఖర్, యార రామలింగయ్య, ధరణ బోయిన కుమార్, కందికంటి సైదులు, మర్రి బిక్షం, పాలడుగు రాములు, ఎకాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# కోణం ఫౌండేషన్ కృషితో అవగాహన

### రైతులకు ఆధునిక సాగుపై శిక్షణ



**కట్టంగూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త,** ప్రపంచ పత్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్టంగూర్ మండలం రామచంద్రాపురంలో మంగళవారం నిర్వహించిన ఖికృషిఖి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన పత్తి రైతులప్రత్యేక అవగాహన సదస్సు లో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు.జిల్లాలోని 30కి పైగా గ్రామాలలో 2000 మందికి పైగా రైతులకు ఈ పంట కాలం మొత్తం అండగా నిలుస్తూ, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ సదస్సులో కోణం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పత్తి ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉంది. పత్తి ఆధారిత టెక్స్టైల్స్, జిన్నింగ్, ఫైబర్ పరిశ్రమల ద్వారా లక్షలాది మందికి ఉపాధి లభిస్తోందని చెప్పారు . నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఎరువులు,పురుగుమందుల సరైన యాజమాన్యం, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సవాళ్లు, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాలపై రైతులకు వారు దిశానిర్దేశం చేశారు. పంట కాలం ఆరంభం నుండి కోత వరకు ఖికృషిఖి కార్యక్రమం ద్వారా రైతులకు అవసరమైన అన్ని సలహాలు, సూచనలు అందిస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోణం ఫౌండేషన్ ప్రతినిధులు అంజయ్య,పరశురామ్,రామచంద్రపురం రైతులు చిట్టీమల్ల పాండు, కందుల లింగస్వామి, నీలం నాగయ్య, నీలం శీను, నీలం సాయిలు, నీలం సూర్యం, నీలం రమేష్, అనామతుల నాగయ్య, పొడిచేతి యాదయ్య, బోయపల్లి పెద్ద యాదయ్య, బోయపల్లి వెంకన్న, అ్ననతుల సైదులు మరియు పలువురు రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ను ఆదరించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**కట్టంగూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త,** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే అభివృద్ధి శక్తులతో సిపిఎం పార్టీ కలిసి పనిచేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు. మంగళవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని అమరవీల స్మారక భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బిజెపిని ఓడించడానికి సిపిఎం పార్టీ ప్రధాన భూమిక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కరణకై ప్రధాన ఎజెండాగానే సిపిఎం ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రజాఉద్యమాలను బలపరిచేందుకు ముందుకు తీసుకు వెళ్ళటానికి రాజకీయ పదవులు ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. సిపిఎంను బలపరిచి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి కోసం జరిగే క్రమంలో ఏ పార్టీ కలిసివస్తే ఆ పార్టీతో కలిసి పని చేయడానికి పార్టీజిల్లా కమిటీ నిర్ణయం తీసుకొని ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు. కలిసి వచ్చే శక్తులతో కలిసి పని చేస్తామని అని తెలిపారు. జిల్లాలో బలమున్నచోట జడ్పిటిసి పోటీ చేస్తామని ఆయన తెలిపారు. జిల్లాలో 120 ఎంపీటీసీలు 200 పై చిలుకు సర్పంచులు 2000 వార్డ్ మెంబర్లు పోటీ చేయడానికి పార్టీలో చర్చిస్తున్నామని తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



దీనికి అనుగుణంగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరు కలిసి వస్తే వారితో కలిసి పని చేస్తాం. ఈ జిల్లాలో ఎన్నికల్లో గెలుపోటము లను నిర్వహించే శక్తి సిపిఎం పార్టీకి ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకు ఒంటరిగా పోటీ చేయ డానికైనా సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు చిలుముల రామస్వామి, గడగోజు రవీంద్రాచారి, జాల రమేష్, ఊట్కూరు శ్రీను, జాల ఆంజ నేయులు, కక్కిరేణి రామస్వామి, గంట వెంకన్న,సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

## ధాన్యం కొనుగోలు ప్రారంభించేది ఎప్పుడో?

**నల్గొండ రూరల్ అక్టోబర్ 07, ప్రభాత వార్త:**





ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుంది. జిల్లాలోని నల్గొండ, తిప్పర్తి, కట్టంగూర్, శాలిగౌరారం మండలాల్లో ముందస్తుగా రోహిణి కార్తెలో నారు పోసి రైతులు నాట్లు వేశారు. ముందస్తుగా నాటు వేసిన పొలాలు ప్రస్తుతం చేతికి రావడంతో రైతులు కోతలు కోసి ధాన్యాన్ని సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సెంటర్లకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో అడపాదడపా వర్షాలు పడుతుండడంతో రైతులు కోసిన ధాన్యాన్ని, చేలపై ఉన్న ధాన్యాన్ని కాపాడుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన ధరలకంటే తక్కువ ధరలకు మిల్లర్లకు అమ్ముకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## బీఎస్పీ నూతన మండల అధ్యక్షునిగా ఇంద్రకంటి లింగస్వామి నియామకం.

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 07**



బహుజన సమాజ్ పార్టీ నార్కట్పల్లి నూతన మండల అధ్యక్షునిగా ఎల్లారెడ్డి గూడ గ్రామానికి చెందిన ఇంద్రకంటి లింగస్వామి నియమించ బడినారు. నకిరేకల్లు నియోజకవర్గం అధ్యక్షులు గూని రాజు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఇంద్రకంటి లింగస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుని బాధ్యత ఇచ్చినందుకు నియోజకవర్గ కమిటీకి , జిల్లా రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ దేశంలో రాజ్యాంగమే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నటువంటి పార్టీ , బహుజన్ సమాజ్ పార్టీ అని, కేవలం బహుజన సమాజ్ పార్టీ ద్వారానే, దేశంలో పేదల బ్రతుకులు మారతాయని ఇంద్రకంటి లింగస్వామి తెలియజేశారు. నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి నియోజకవర్గం అధ్యక్షులు గూని రాజు కి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్ కి , ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీఎస్పీ పార్టీ తన సత్తా చాటుతుందని తెలియజేశారు.

## ఘనంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**కట్టంగూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త,**



శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం కట్టంగూరు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి కట్టంగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు పూలమాలలు, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల పంచాయతీ అధికారి కల్లేపురం స్వరూప రాణి, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, కట్టంగూరు మండల ఏపీఓ కడెం రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ మద్ది సులోచన, ఏ.పి.యం రాములు, సిసిలు, కంప్యూటర్ ఆపరేటర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ రూ.10వేల ఆర్థిక సహాయం

**కట్టంగూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త,**



ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన పొడిచేటి అంజమ్మ కుటుంబాన్ని మంగళవారం పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నర్సింహా గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకొని, మానవతా దృక్పథంతో రూపాయలు 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది ఫౌండేషన్ పేద ప్రజల అండదండగా నిలుస్తున్నదని, సేవా కార్యక్రమాలు లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, పోగుల సైదులు గౌడ్, పోగుల అంజయ్య గౌడ్, యర్కల మల్లేష్ గౌడ్ , అయితగోని సైదులుగౌడ్ , మద్దెల శివ గౌడ్, ఎర్ర రవి, మాతంగి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు :

### అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు



బొమ్మల రామారం అక్టోబర్ 7 ప్రభాతవార్త: లింగ నిర్ధారణ చేసి శిశ్యులను చంపితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ కొందరి ఏఎన్ఎంలు ప్రైవేటు ఆర్ఎంపి డాక్టర్లతో కుమ్మక్కై మొబైల్ స్కానింగ్ సెంటర్ లకు గర్భిణీ స్త్రీలను లింగ నిర్ధారణ కోసం పంపిస్తున్నారని అలాంటివారు ప్రభుత్వం ప్రాథమిక దావ కాలంలో వారిని చేర్పాలని సూచించారు ప్రైవేట్ వాళ్ళు ఏఎన్ఎంలతో కుమ్మక్కై ఆర్ఎంపీ డాక్టర్లు దందా కొనసాగిస్తున్నారని అలాంటి వారిపై నిర్ధారణ తేలితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు అనంతరం మధ్యాహ్న భోజనంలో భాగంగా మండలంలోని చీకటి మామిడి ఉన్న ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేసి విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు...

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు



**గుండాల, అక్టోబర్ 7 ప్రభాతవార** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంద ర్శించారు .ఈ సందర్భంగా ఆశ వర్కర్లతో జరుగుతున్న సమా వేశంలో పాల్గొని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ఆశ వర్కర్లు అందరూ తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. గ్రామాల్లో పల్లె దవాఖాన ల్లో కూడా ఎం ఎల్ ఎచ్ పి లు ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమయం పాలన పాటించా లన్నారు. ఆశా వర్కర్లు గ్రామాల్లో ఉన్నా గర్భిణి మహిళలతో రెగ్యులర్ గా మాట్లాడుతుండాలని,ప్రతి గర్భిణి స్త్రీసాధారణప్రసవాలకు ,సిజేరియన్ కి గల తేడా వారికి అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. నార్మల్ డెలివరీ కి సిద్ధం చేయాలని, అప్పుడే వాళ్ళు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామంలో చేపట్టిన ఫీవర్ సర్వేలో ఏమైనా విష జ్వరాలు వచ్చాయా, ఉంటే మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రులకు తరలించాలన్నారు. అంతకుముందు మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామానికి ఎన్ని ఇల్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం ఎన్ని పూర్తి చేసుకున్నాయి, మిగిలిన నిర్మాణాలు ఏ ఏ దశలో ఉన్నాయో నన్న వివరాలపై సంబంధిత అధికారుల నుంచి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్ హైమావతి తోపాటు వివిధ శాఖల అధికారులు అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసు నమోదు

### జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

**భువనగిరి అక్టోబర్ 7 ప్రభాతవార్త:** దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు. అన్నారు మంగళవారం ఆయన కలెక్టరేట్ సమావేశం మందిరంలో 20252026 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు సెంటర్ల ఏర్పాటు,నిర్వహణపై రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ దాన్ని కొనుగోలు నిర్వహణలో ఎటువంటి ఎటువంటి అవకతవకలకు పాల్పడిన బాధ్యులపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు .జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందస్తు ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేసి, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బంది చర్యలు తీసు కోవాలని సూచించారు. , రైతుల రక్షణ కోసం టార్పాలిన్ కవర్లు అందు బాటులో ఉంచుకోవాలని, కొనుగోలు సెంటర్ల ఏర్పాటుకు మహిళా సంఘాల సహకారంతో ముందుకు వెళ్ళిపోతున్నామని చెప్పారు.“ఐకెపి, సమ భావన సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు తదితర సంస్థల ద్వారా 322 కేంద్రాలను ఏర్పాటు చేయడమైందని, జిల్లా స్థాయి ధాన్యం కొనుగోలు కమిటీ క్రమానుగుణంగా పని చేస్తోందని తెలిపారు., ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి, డాటా ఎంట్రీలో పొందుపరచాలని, కొనుగోలు రవాణా, డ్రై మిషన్లు, ప్యాడి క్లీనర్స్, వేయింగ్



మిషన్లు, మ్యాచ్చర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.కేంద్రాలలో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ,ప్యాడి సెంటర్లను శుభ్రంగా ఉంచాలని,ట్యాబ్ ఎంట్రీ నిర్వహణను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు.క్రెస్ మిల్లులకు ధాన్యాన్ని వెంటనే పంపించేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని, రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేసే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి, ప్రభుత్వం వరిదాన్యం క్వింటాలకి ఏ గ్రేడ్‌కు రూ.2389సాధారణ రకం క్వింటాలకి రూ.2369 చొప్పున మద్దతు ధరను ప్రకటించిందని, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు.ఈ సమావేశంలో డిఆర్డీఓ నాగిరెడ్డి, డిసిఓ శ్రీధర్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ హరికృష్ణ, డిఏఓ రమణ రెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### : దాసరి పాండు

**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు పని చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పిఎస్ గార్డెన్లో మండల సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం వంటిపెంటి గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండి అనేక పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా కమ్యూనిస్టు పార్టీల పోరాట ఫలితంగానే వచ్చాయని, అనేక హక్కులు చట్టాలు సాధించుకోవడం జరిగిందన్నారు. నేటి ప్రభుత్వాలు వాటి అమలను సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతూ సమస్యల వలయం లోకి నెట్టడం జరుగుతుందని, స్థానికంగా గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు. పెన్షన్లు లేక రైతుబంధు అమలుగాక రుణమాఫీ అమలు కాకుండా సమస్యలు ఎదుర్కొట్టిన ప్రజలను ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు సిపిఎం పార్టీ నిర్వహించడం జరిగిందని, సిపిఎం పార్టీ పోరాట ఫలితంగానే అనేక గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అయ్యాయని స్థానికంగా జరుగుతున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, వార్డ్ మెంబర్ల ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేని పార్టీలను ఎండగట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం, గుణమైన స్వామి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, నాయిని రామ్ రెడ్డి, చెరుకు మల్లేశం, మల్లెల శ్రీశైలం, తుమ్మలగూడెం యాదయ్య, భాషాబోయిన రాములు, కందడి వెంకటరెడ్డి, పొనగాని బిక్షపతి, రేసు యాదిరెడ్డి, ఏ నాగయ్య, ఎరుకల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ లక్ష్యాన్ని నెరవేర్చాలి

### :ఎం.పీ.డీ.వో రాములు

**రామన్నపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త** ఉల్లాస్ లక్ష్యాన్ని నెరవేర్చాలని స్థానిక ఎంపీడీవో రాములు కోరారు. నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా వయోజన విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త నిర్వహణలో మంగళ వారం ఉపాధ్యాయులకు, వి .ఏ .ఓ లకు చేపట్టిన “ఉల్లాస్ “ ఒకరోజు మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని రామన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆవుల రాములు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు పై బడిన మహిళా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయుటకు ఈ ఉల్లాస్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని, 100 శాతం అక్షరాస్యత సాధించడం దీని లక్ష్యం అని, దీనికై అందరూ తమ తమ స్థాయిలో కృషి చేద్దామని శిక్షకులకు సూచించారు. గ్రామ స్థాయిలో ఎంపిక చేసిన వాలంటీర్లకు 9వ తేది గురువారం శిక్షణనిచ్చి చైతన్యపర్చి ఆయా గ్రామాలలో గుర్తించిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడంలో వి. ఏ .ఓలు ఉపాధ్యాయుల సహకారంతో తగిన బోధనా పద్ధతులను పాటిస్తూ బోధన జరిగేలా ప్రయత్నించి ఉల్లాస్ విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమ డైరెక్టర్, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి, రిసోర్స్ పర్సన్ లు ఉయ్యాల బిక్షమయ్య, కొత్త కోటేశ్వర్, బొడ్డుపల్లి రాములు, పాల్వంచ హరికిషన్, ఉపాధ్యాయులు, స్థానిక వి ఏ ఓ లు పాల్గొన్నారు.




# మతపరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదు

### రాజాసింగ్ పై పీడియట్టు నమోదు చేయాలి

### ముస్లిం జేఏసీ నాయకులు



**భువనగిరి రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ముస్లింల ఆరాధ్య దైవమైన మహమ్మద్ ప్రవక్త పై గోషామహల్ శాసనసభ్యులు రాజా సింగ్ విద్వేషపూరిత ప్రసంగం, మతపరమైన వ్యాఖ్యలు చేయడం ముస్లింల మనోభావాలను కించపరిచి నందుకు,కేసు నమోదు చేయాలని భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం జేఏసీ నాయకులు మాట్లాడుతూ గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ను ఉద్దేశించి ఎవరి తండ్రయితే 14 వందల సంవత్స రాలుగా ముఖం దాచుకుని తిరుగుతున్నాడో,వారి పిల్లలు ఖిఐ లవ్‌ఖిబ్యానర్లు,పోస్టర్లతో రోడ్ల మీద తిరుగుతున్నారని మాట్లాడటం ముస్లింలను కించపరిచే, రెచ్చగొట్టే వ్యాఖ్యలపై పీడీ యాక్ట్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మహమ్మద్ అతహర్, షరీఫ్, ఇబ్రహీం, ఇంతియాజ్ ముస్లిం నాయకులు షరీఫ్ ఇబ్రహీం,మోలానా ఇమాద్,రహీం అంజద్, అఫ్రోజ్, అబ్దుల్,ఫసి నాజిమ్ సల్మాన్,అల్తాఫ్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వాల్మీకీ, కొమురం భీమ్‌కు నివాళిలు:

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



వాల్మీకి జయంతి, కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు పురస్క రించుకొని మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో జె. రాములు నాయక్ వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆదివాసుల హక్కుల కోసం అలు పెరగని పోరాటం చేసిన వ్యక్తి కొమరం భీమ్ అన్నారు.అలాగే రామాయణం రచించిన వాల్మీకి అందరికి ఆదర్శ ప్రాయుడున్నారు. వాల్మీకి రచనలతోనే రామాయణం, అందులోని విలువలు సమాజానికి తెలిశాయన్నారు. ఈ కార్యక్రమంలోసూపర్డెంట్ ఎ.లోకేశ్వర్ రెడ్డి, శేఖర్, ప్రసాద్, నరేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవ భరత్ సాక్షరత కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం:

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 7 ప్రభాతవార్త:**




వయోజన విద్య పై విద్యాశాఖ, జిల్లా గ్రామినాభివృద్ధి సంస్థ అద్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విఓఎలకు మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక రోజు శిక్షణ కార్యక్రమంను మండల విద్యాదికారి కె.మహాదేవరెడ్డి మంగళవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల పైబడి నిరక్షరాస్యులు పాఠశాలకు వెళ్ళని వారిని (టిఓఎస్ఎస్) ఓపెన్ పాఠశాల నందు విద్యను అభ్యసించాలని, వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం దిని యొక్క ముఖ్య ఉద్దేశమని ముఖ్యంగా మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ యన్.స్వామి, పి.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

**అడ్డగూడూరు, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐకేపీ, వీఓఏనవ భారత్ సాక్షరతా ఉల్లాస్ మండల స్థాయి శిక్షణా కార్యక్రమం మండల విద్యాధికారి నర్ర సబిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. చదువు మధ్యలో నిలిపివేసిన వారు ఓపెన్ స్కూల్ సద్వినియోగం చేసుకుని విద్యావంతులుగా మారాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, ఏల్ డీప క్రాంతి కుమార్, ఆర్పీలు మహేష్, నరేందర్ సీసీలు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.



# అభిమానులు, ఆత్మీయుల బరువెక్కిన గుండెలతో అంతిమయాత్ర

కడసారి దర్శనానికి పోటెత్తిన పార్టీ శ్రేణులు.

అంతిమయాత్రలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**మిర్యాలగూడ. అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు, 14వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ ఆత్మీయుల, బంధువుల, పార్టీ శ్రేణుల, అభిమానుల అశ్రునయనాల మధ్య మంగళవారం బాధాతప్త హృదయంతో నిర్వహించారు. ఈనెల 6న ( సోమవారం) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన గంధం రామకృష్ణ మృతదేహాన్ని పలువురు ప్రముఖులు, అభిమానులు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తమ కుటుంబ సభ్యున్ని కోల్పోయినట్లుగా అంత బాధాతప్త హృదయంతో రామకృష్ణ అమర్ రహే అంటూ అంతిమయాత్రలో పాల్గొన్న వారు కన్నీటి పర్యంతమయ్యారు. చిన్న వయసులోనే ప్రజా జీవితంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అవిశ్రాంతం శ్రమించి అందరి మధ్యలో చెరగని ముద్ర వేసిన ఆయన మరణం జీర్ణించుకోలేని అభిమానులు పార్టీ శ్రేణులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ కేతా వత్ శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, రాజకీయాలకతీతంగా తాజా మాజీ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, మున్నూరు కాపు సంఘ నాయకులు మృతుడి భార్య సంధ్య, కుమారుడు కుమార్తెకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారిని ఓదార్చారు. చిన్న వయసులోని ప్రజల్లో అంతటి అభిమానాన్ని సంపాదించుకున్న ఆయన పేదల గుండెల్లో గూడు కట్టుకొని చెరగని ముద్ర వేశారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, జానీ, 25 వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, వార్డ్ ఇన్చార్జులు చిలుకూరి బాలు,అబ్బుల్లా, మేకల శ్రీనివాస్. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, కోదాటి అనిల్, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, మీడియా ఇన్చార్జి శరత్, నాయకులు నాగు నాయక్, నాగరాజు యాదవ్, పాత కోటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## కోత దశలో తగు జాగ్రత్తలు పాటించాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



**మాడుగులపల్లి, అక్టోబర్ 07** కోత దశకు వచ్చిన వరి పంటలను పరిశీలించిన, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్. మంగళవారం గారకుంటపాలెం, గోపాల పురం గ్రామాలలోని వరి పంట ను మండల వ్యవసాయ అధికారి శివరాం తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కోత దశకు వచ్చిన సమయం లో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, ఏ గ్రేడ్ ధాన్యానికి 2389/గాను సాధారణ రకానికి 2369/గాను,కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రోత్సహా కంగా అందించే 500/ బోనస్ ను రైతులు పొందాలని,కోతల సమయంలో ధాన్యం లో 17 శాతం తేమ ఉండేలా,తాలు, లేకుండా,ధాన్యాన్ని సుభ్రపరచి, బోనస్ ను పొందాలని తెలిపారు.ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారి వేణుగోపాల్ రెడ్డి, రైతులు తదితరులున్నారు.

## చెత్త చేదారంతో దుర్వాసన

మాడుగులపల్లి, అక్టోబర్ 07 ప్రభాతవార్త



మండలంలోని కల్వలపాలెం గ్రామంలో, గత 40 సంవత్సరాల క్రితం పంట పొలాలకు నీరు అందించిన బావులు, కాల క్రమంలో నిరు పయోగంగా మరడం,ఆ బావులు, ఆవాసాల మధ్య ఉండడం తో, కొందరు వ్యక్తులు చనిపోయిన కోళ్ళు,కుక్కలు, గోర్లను,చెత్త, చేదారం తీసుకొచ్చి బావులలో పడవేయడం తో,దుర్వాసన వెదజల్లుతుందని, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల నిరక్ష్యం వలన,చెత్తను సేకరించక పోవడం వలన,దోమలు, ఈగల తో,జ్వరాల బారిన పడి



ఆసుపత్రుల్లో డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని, చుట్టు పక్కల నివాసం ఉండే కుటుంబాలకు ఇబ్బందిగా మారిందని, వీలైతే బావులను పూడ్చాలని,చెత్త వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, యువత మహిళలు కోరుతున్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్




**భువనగిరి రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త:** డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం భువనగిరి బస్టాండ్ ఆవరణంలో డ్రగ్స్ రోడ్డు భద్రత సైబర్ నేరాలపై తమ ఆట పాటల తో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలనిసైబర్ నేరాల బారిన పడవద్దని, ఆన్లైన్ మోసాలకు యువత బలి కావద్దని హెచ్చరించాడు, వాహానాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్, పోలీస్ సిబ్బంది,తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు. రాచకొండ రంగన్న, మా పల్లె శంకర్, మందుల కృష్ణ, ఎండి జాంగిర్, గొల్లపల్లి కిట్టు, పాశం రాములు,బోనాల నరేందర్, తాటిపాముల శంకర్, మైసూర్ల సురేష్, గుండెల లింగసామి, ఎర్రచరణ్ రాజ్, భూపతి సిద్ధులు యాట సంధ్య, సుడి లావణ్య, జగజ్ జ్యోతి పాల్గొన్నారు.

## పది విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

జిల్లా విద్యాధికారి బిక్షపతి





**మిర్యాలగూడ, అక్టోబర్ 7 ప్రభాతవార్త** పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ర్యాంకుల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి బొల్లారం బిక్షపతి కోరారు. మంగళ వారం మిర్యాల గూడ మండలం లోని అవంతి పురం కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఎంఈఓ. బాలు నాయక్ తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందించాల్సిన ఆహార పదార్థాల, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి,నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిణి పార్వతి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనర్స్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులుగా తాడూరు కృష్ణ

*భువనగిరి రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

భువనగిరి యూనిట్ పెన్షనర్స్ సంగం సర్వసభ్య సమావేశం మంగళ వారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాడూరు కిష్టయ్య జిల్లా కార్యదర్శిగా మాటూరి చంద్రయ్య, ఫైనాన్స్ సెక్రటరీగా డి ఆగయ్య,అసోసియేట్ అధ్యక్షులుగా భువనగిరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎండి దావూద్ అలీ, ఉపాధ్యక్షురాలుగా పి శోభారాణి,జాయింట్ సెక్రటరీగా వి ప్రదీప్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి నరసింహ స్వామి, పబ్లిసిటీ సెక్రటరీగా మచ్చ ఆంజనేయులు,జిల్లా కౌన్సిలర్ లు గా కే సత్యనారాయణ రెడ్డి, కే రవీందర్, ఎ నారాయణ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కే మోహన్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి రేఖల ఆనందం ఎన్నికల అధికారి నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నరసయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



. హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :

సిపిఎం పార్టీ సీనియర్ నాయ కులు, దివంగత మాజీ ఎంపిటిసి పాశం నరసయ్య ఆశయ సాధన కు కృషి చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పాశం నరసయ్య మొదటి వర్ధం తి సందర్భంగా ఆయన చిత్రప టానికి సిపిఎం పార్టీ కార్యాల యం లో పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ పాత తాలూకా హుజూర్ నగర్ నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి అహర్ని శలు కృషి చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధు లు భీమిరెడ్డి నరసింహా రెడ్డి అరిబండి లక్ష్మీ మ్ర నారాయణ మేదరమట్ల సీతా రామయ్య, కే.నారాయణ ఆదర్శ నాయకుల నాయ కత్వంలో పనిచేశారని గుర్తు చేశారు. నేడు దేశంలో మనువాదం, మతోన్మాదం పెచ్చ రిల్లి పోతున్న సందర్భంలో యువత మతోన్మాదానికి, మను వాదానికి వ్యతిరేకంగా పోరాడా లని పిలుపునిచ్చారు. నరసయ్య ఆశయా లు సాధించాలంటే రానున్న స్థానిక ఎన్నికల్లో సిపిఎం అత్యధిక స్థానాలు దక్కించుకు నేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు మండ ల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంక ట నారాయణ, పార్టీ మండల కమిటీ నాయకు లు పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, రేపాకుల వీరస్వా మి, పాశం వీరబాబు పంగ వెంక టి తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం



నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాతవార్త

నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ సంఘం మంగళవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గౌరవ అధ్యక్షులు మొగరాలసత్య నారాయణ. అధ్యక్షులగ కాపర్తి శ్రీను, ప్రధాన కార్యదర్శి జంపాల శ్రవణ్ కుమార్ కోశాధికారి దేవులపల్లి కార్తీక్, ఉపాధ్యక్షులు కేతువరపు రాంప్రసాద్, తిరుమలగిరి నాగయ్య, సహాయ కార్యదర్శి సమ్మెట వెంకన్న, సహాయ కార్యదర్శులు గమొగరాల ఉదమెడిసినమెట్ల రాజులు ఎన్నికయ్యా, ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన కాపర్తి శీను మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణల ను రాజకీయంగా ఆర్థికంగా విద్య వైద్యం లో అవకాశాలు కల్పించాలని నాయి బ్రాహ్మణ ప్రత్యేకత కులవృత్తిని అభివృద్ధికి చట్టం ఏర్పాటు చేయాలి కోరారు, ఈ సమావేశంలోమాజీ అధ్యక్షుడు మొగరాల వాసు, జంపాల వెంకన్న హుజూర్నగర్ నియోజకవర్గం యూత్ లీడర్ మిడిసినమెట్ల సతీష్ , మేడిపల్లి నాగయ్య, పేరూరి సైదులు, పిల్లుట్ల లక్ష్మణ్ ,ధన మూర్తి ,కృష్ణ వీరబాబు, శివ, తిరుమలగిరి నాగేశ్వరరావు నాని తదితరులు పాల్గొన్నారు

## అనంతపద్మనాభునికి పంచామృత అభిషేకం..

. హుజూర్ నగర్ , అక్టోబర్ 7, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీ మ్రనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ అనంతపద్మనాభ స్వామి వారికి పౌర్ణమి సందర్భంగాపంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు మూలవిరాట్లకు, శ్రీ గోదా అమ్మవారికి, ఆల్వార్లకు, క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి సహకరించిన గుండా జనార్ధన్ పద్మా ,సకినాల రజనీకాంత్ ,అమలా దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, యరగాని గురవయ్య, సురభి సైదులు, తెల్లమేకల వెంకటేశ్వర్లు, సిద్దెల ప్రవీణ్, నరేష్, ముడుంబై లక్ష్మి మ్ర, ఆలయ సిబ్బంది కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్,

## శారీరక మానసిక ఆరోగ్యాలను సమాంతరంగా పరిరక్షించుకోవాలి

### .... ఇంపాక్ట్ ట్రైనర్ నారీ సెల్ డైరెక్టర్ శ్రీలత



నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాతవార్త

శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక రోగ్యాన్నిసమాంతరంగా పరిరక్షి ంచుకోవాలని ఇంపాక్ట్ ట్రైనర్ నారీ సెల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత అన్నారుమంగళవారంనేరేడుచర్ల లో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లుకు మాదకద్రవ్యాల వినియోగం తో జరిగే నష్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పలు సూచనలు ప్రతినిత్యం ఆశ వర్కర్లు ఆస్పత్రి సిబ్బంది అంతా కూడా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటున్నారు కానీ పని ఒత్తిడి వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది అది వారికే కాదు వారి దగ్గరికి వచ్చే ప్రతి ఒక్క పేషెంట్ కి కూడా అవసరం శారీరక ఆరోగ్యం బాగుండాలంటే మంచి భోజనము నిద్ర సరిపోతుందని మానసిక ఒత్తిడి తగ్గించుకొని యోగ మెడిటేషన్ కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపడం , సెల్ ఫోన్ వాడకం తగ్గించడం , మనకు లేని వాటి గురించి కాకుండా మనలో ఉన్న వాటి గురించి ఆలోచించడంచిన్న చిన్న ఆనందాలను కుటుంబ సభ్యులతో పంచుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా కుదుటపడుతుందని అన్నారు, దానితో పాటుఆడవాళ్లు శారీరక ఇబ్బందులు తగ్గించుకుంటూ మానసికంగా బలంగా ఉండాలనిసూచించారు. ఈ కార్యక్రమానికి ట్రైనర్ కొత్త లక్ష్మణ్, వైద్య అధికారి డాక్టర్ పున్న నాగిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ కే ధనమ్మ, దైద వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ జిఎం నరసయ్య, విద్యా రచన అంజలి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జిపై దాడికి నిరసనగా రాస్తారోకో



నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాత వార్త

దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సనాతన ధర్మం పేరుతో దాడి కీ నిరసనగా మంగళవారం నేరేడుచర్లలో రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ సనాత ధర్మం పేరుతో జరుగుతున్న ప్రచారంపై జస్టిస్ గవాయి తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశారని అది ప్రశ్నించాల్సింది ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాకేష్ కిషోర్ కాదని అందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తప్ప భౌతిక దాడులకు దిగటం సరైన పద్ధతి కాదని భౌతిక దాడులకు దిగడమే సనాతన ధర్మం యొక్క లక్షణమా ఆయన ప్రశ్నించారు, జస్టిస్ గావాయిపై దాడి చేయడం అంటే మొత్తం న్యాయ వ్యవస్థ పైనే దాడి చేయడం లాంటిదని, మన లౌకిక వ్యవస్థపై కూడా దాడి చేయడం మన్న విషయాన్ని భరత జాతి గమనంలో ఉంచుకోవాలని అన్నారు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లోజిలకర్ర రామస్వామి చిలకరాజు శ్రీనివాస్ నాగేందర్ కలిమ్ మంద బిక్షం హుస్సేన్ తకెళ్ళ నాగార్జున పల్లెపంగ నాగరాజు వాస పల్లయ్య అంబటి బిక్షం కరుణాకర్ సయ్యద్ హుస్సేన్ ఇంజమూరి మల్లయ్య రామూర్తి శ్రీను మత్తయ్య ఉపేందర్ శ్రీనివాస్ పిడమర్తి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ హనుమాన్ చాలీషా పారాయణములు

మేళ్ళచెర్వు అక్టోబర్ 7 ప్రభాత వా



స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయములో మంగళవారం శ్రీ హనుమాన్ చాలీషపారాయణములు తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు, వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శక్తి రాజ కుమార్, సుదర్శనం, ప్రసాద చార్యులు, మోహన కృష్ణమా చార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాతవార్త

మహర్షి వాల్మీకి జయంతిని స్థానిక పురపాలక సంఘ కార్యాలయం లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగామహర్షి వాల్మీకి చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాల య అధికారులు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఆర్ టియు జిల్లా గౌరవ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి

నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాతవార్త



ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షునిగా నేరేడుచర్లకు చెందిన ఉపాధ్యాయులు కొణతంవెంకటరెడ్డినియమిస్తు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్ లు ఉత్తర్వులు జారీ చేశారు. కొణతం వెంకటరెడ్డి 1998వ సంవత్సరం నుండి పీఆర్ టియుసంఘంలో సభ్యత్వం కలిగి సంఘ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, 5 సంవత్సరాలు నూతన పాలకవీడు మండలానికి తొలి పీఆర్ టియుఅధ్యక్షుడిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా పీఆర్ టియుజిల్లా కౌన్సిలర్గా, ఉమ్మడి రాష్ట్రంలో పీఆర్ టియురాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా పీఆర్ టియుసంఘ పటిష్ఠతకు చేసిన సేవలను గుర్తించి పీఆర్ టియుటీయస్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నియమించారు, వెంకట్ రెడ్డి నియామకం పట్ల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండుగుల ఎల్లయ్య, మేకల రాజశేఖర్, గోదేశి దయాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ యూసఫ్, పాలకవీడు మండలం శాఖ అధ్యక్షుడు కొండా బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు , పాలకవీడు మండల అసోసియేట్ అధ్యక్షులు అంజయ్య, అనంతగిరి మండల అధ్యక్షులు మొహమ్మద్ జహీర్ ఖాన్ , మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రగడ శేఖర్, నాయకులు నాగ శంకర్ , రాజేష్ , నాయిని శ్రీనివాస్, మట్టి కొండయ్య, నాగరాజు, మొక్క రమేష్ , నారాయణ రెడ్డి కిరణ్ కుమార్, గోలితిరుపతయ్య, సూర్యం, సాదు బ్రహ్మానందం లు హర్షం వ్యక్తం చేశారు.

## సుప్రీంకోర్టు జడ్జి పై దాడి పట్ల ఖండన

నేరేడుచర్ల అక్టోబర్ 7 ప్రభాతవార్త

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై చేసిన దాడిని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు, సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి చేయడం అంటే మన దేశ ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం పై దాడి చేయడమేనని ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కిషోర్ రాకేష్ పై తీవ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మానికి కాలం చెల్లిపోయిందని, జస్టిస్ గవాయ్ అభిప్రాయ పడితే భౌతిక దాడికి దిగుతారా ఇదేనా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం అని ప్రశ్నించారు. ఏదైనా తప్పు మాట్లాడితే న్యాయపరమైన, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి తప్ప కోర్టు హాల్లోనే భారత ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు,

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత..

ఆలేరు అక్టోబర్ 7 ప్రభాతవార్త



దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. శ్రీ షిరిడి సాయిబాబా 25వ వార్షికోత్సవం వేడుకలు పురస్కరించుకొని, మంగళవారం శ్రీ షిరిడి సాయిబాబా సంస్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. షిరిడి సాయిబాబా ఆలయంలో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరికి భక్తి భావం కలిగి ఉండాలని కోరారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్, సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఫస్ట్ బోర్డు ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఐడియా శ్రీనివాస్, అశోక్, శ్రీనివాస్, వెంకటేష్, ఆడెపు బాలస్వామి, మదాన్ని పిలిఫ్, రచ్చ రామ్ నర్సయ్య, కొలుపుల హరినాథ్, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, సారాబ్ సంతోష్,నీలం పద్మ, వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ సిద్ధం కావాలి

తుర్కపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవా



స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోదా శ్రీరాములు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో వల్లపు భగవంతు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక సంస్థల షెడ్యూలు వచ్చినందున ఆలేరు నియోజకవర్గంలోని గ్రామ శాఖలన్నీ సమావేశం జరుపుకొని ఎన్నికలకు సిద్ధం కావాలని, బలమున్నచోట్ల సర్పంచ్, ఎంపీటీసీలకు పోటీ చేయుటకు నాయకత్వం సిద్ధం కావాలని కోరారు. ఎన్నికల్లో మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లెం కృష్ణ, మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, సహాయ కార్యదర్శి గుంటుపల్లి సత్తయ్య, కలకుంట్ల సత్యనారాయణ, భూమయ్య, పెద్దులు ,భూక్య హరి, యాదగిరి , మల్లయ్య పాల్గొన్నారు

## యువతకు సాంకేతిక విద్యతో ఉజ్వల భవిష్యత్తు..



ఆలేరు, అక్టోబర్ 7 ప్రభాతవా

వివిధ సాంకేతిక కోర్సుల్లో శిక్షణ పొందడం ద్వారా యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం ఆలేరు మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏటీసీ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న కోర్సులు, ల్యాబ్ సౌకర్యాలు తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.కలెక్టర్ విద్యార్థులతో సంభాషిస్తూ ప్రస్తుత కాలంలో కేవలం డిగ్రీలతోనే కాదు, సాంకేతిక విద్యతో కూడిన నైపుణ్యాలు ఉంటే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోనూ మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఈ ఏటీసీ శిక్షణ మీ భవిష్యత్తుకు దోహదం చేస్తుంది. కష్టపడి, శ్రద్ధతో ట్రైనింగ్ పూర్తి చేసుకోవాలి అని సూచించారు.రాబోయే రోజుల్లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ రంగంలో విస్తృత స్థాయిలో ఉద్యోగావకాశాలు ఉంటాయని కలెక్టర్ అన్నారు. ఏటీసీ లో శిక్షణ పొందిన యువతకు మెరుగైన భవిష్యత్తు కలుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరి కృష్ణ, రాజ్ కుమార్, ఏటీసీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉల్లాసవంత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

రాజాపేట, అక్టోబర్ 7 ప్రభాతవా



మానవ మనుగడకు అక్షరాస్యత ప్రాథమిక విద్య అత్యంత కీలకమైనవని వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవభారత్ శిక్షణ కార్యక్రమం ఉల్లాస్ పై శిక్షణ కార్యక్రమము జరిగింది. రాజపేట మండలం డి ఆర్ డి ఎ (విఏ ఓ )లకు ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమ ఎంఈఓ చందా రమేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా వయోజన విద్య ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారెడ్డి శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల విద్యార్థులు, స్వయంసేవక సంఘాలుఖి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు భాగ స్వాములు అవుతారన్నారు. . మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కళ్ళు . పాఠశాల వయసులో విద్యా అవకాశాలు కోల్పోయిన 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాశుల ను అక్షరాస్యులుగా చేయడం కార్యక్రమం ప్రత్యేకత అన్నారు. నిరక్షరాస్యత దేశానికి కలంకమని నిర్మూ నిర్మూలనకు కృషి చేయాల్సిన బాధ్యత గా గాంధీ సూచించారని గుర్తు చేశారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తడక రాజు మాట్లాడుతూ వయోజన వాచకాలపై అవగాహన కలిగి ఆసక్తికరంగా బోధించాలన్నారు. అభ్యాసకుల ఆత్మగౌరవానికి అక్షర సాధన మూలమన్నారు. నమిల భరత్ కుమార్, ఉదయ్ కుమార్ డీఆర్పి లుగా మార్గదర్శిని, అక్షర వికాసం పుస్తకాలపై ఆటపాటలతో బోధించారు.

## ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన డీఈవో



రాజాపేట, అక్టోబర్ 7 ప్రభాతవా

రాజపేట మండలంలోని బసంతాపురం,నమిల ప్రాథమిక పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను మమత, సిఆర్పి జె.పద్మావతి ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. మండలంలోని పాఠశాలల పర్యవేక్షణ నిరంతరం కొనసాగిస్తూ తగు సూచనలు ఇస్తున్న ఎంఈఓ చందా రమేష్ ను ప్రత్యేకంగా డీఈఓ కందుల సత్యనారాయణ అభినందించారు.

## ఘనంగా కోమురం భీం వర్ధంతి వేడుకలు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



మోటకొండూర్ అక్టోబర్ 7 ప్రభాతవా

మోటకొండూర్ కోమురం భీమ్ వర్ధంతి వేడుకలు, మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు,మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తాసిల్దార్ నాగా దివ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కోమురం భీం చిత్రపటానికి, వాల్మీకి చిత్రప టానికి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కోమురం భీం అలుపెరగని పోరాటం చేశారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేలని అన్నారు. వాల్మీకి అందించిన రామాయణ సందేశం ఆదర్శనీయ మని అన్నా రు. ఈ కార్య క్రమంలో డిప్యూ టీ తాసిల్దార్ జయలక్ష్మి ్మ, ఆర్ ఐ లు, ఆసిఫ్, రామా రావు, సిబ్బంది పాల్గొన్నారు




## రాజపేటలో కొమరం భీం వర్ధంతి

రాజపేట, అక్టోబర్ 7 ప్రభాతవా



రాజపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో నాగవేణి, సూపరిండెంట్, సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కొమరం భీమ్ ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు.

## జై శ్రీమన్నారాయణ భక్త బృంద పారాయణం

రాజాపేట అక్టోబర్ 7 ప్రభాతవా

రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో నూతన గృహప్రవేశం సందర్భంగా జై శ్రీమన్నారాయణ భక్తబృందం చే సామూహిక పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోళ్ళ ముకుందంరెడ్డి స్వరూప దంపతుల నూతన గృహప్రవేశం. సందర్భంగా సాయంకాల సమయంలో వారి ఇంట్లో విష్ణు సహస్రనామ పారాయణం, లలిత సహస్రనామ పారాయణం, గోవింద నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం, హరే రామ హరే కృష్ణ ఏకనామ జపం చేసారు. ఈ పారాయణం లో రాపాక భాగ్యలక్ష్మి ్మ, పెంట రజిత, బిర్రు భాగ్యలక్ష్మి ్మ, పుష్ప, చామకూర అరుణ, పరమేశ్వరి, అనిత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నూతన గృహప్రవేశం సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీ స్వామివారికి ప్రభ అందజేత



యాదగిరిగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవా

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారికి మంగళవారం హైదరాబాద్ చెందిన భక్తులు 3 లక్షల రూపాయల విలువైన ప్రభను బహుకరించారు. ఖడ్గే కార్ జగదీశ్వర్, భాగ్యవతి వినయ్ ఈశా, గరుడపల్లి బాలేష్ గుప్తా అన్నపూర్ణ దేవి, శివప్రసాద్ స్రవంతి కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా వచ్చి ఆలయ అధికారి రఘుకు ముఖమండపంలో అందజేశారు. రాగి రేకుపై బంగారు పూత గల ప్రభ స్వామివారికి అందజేయడం సంతోషంగా ఉందని దాతలు తెలిపారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు దాతలకు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ ఏఈఓ రఘు దాతలకు కృతజ్ఞతలు చెప్పారు.

## సత్రము, ఆలయ ఈసి మెంబర్ బాలయ్య మృతి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవా

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి ఆలయం చెంతన గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన సత్ర సంఘం, లోటస్ టెంపుల్ కార్యనిర్వాహక సభ్యులు గార్లపాటి బాలయ్య (84) సోమవారం రాత్రి మృతి చెందారు. మంగళవారం సాయంత్రం యాదగిరిగుట్టలో సాంప్రదాయ బద్దంగా అంత్యక్రియలు జరిగాయి. ఆలయ సత్రం పాలకవర్గం సభ్యులు శాశ్వత గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, అధ్యక్షులు బెజుగం వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్, కోశాధికారి బచ్చు చందేశ్వర్, ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దుటూరి రాజేశ్వరరావు, ఇతర సభ్యులు, యాదగిరిగుట్ట పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు, గ్రామస్తులు బంధువులు సంతాపం తెలిపి పలువురు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సంస్కృత భాషలో తొలి కావ్యమైన రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి ఆదికవి.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*సూర్యాపేట, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

సంస్కృత భాషలో తొలి కావ్యమైన రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి ఆదికవి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశమందిరంలో,నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్స వాలకు ఆయన,ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మహర్షి వాల్మీకిచిత్రప టానికి,పూల మాలవేసినివాళులర్పించిన,అనంతరం ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి దొంగ నుండి ఆదికవిగా మారి సమాజానికి ధర్మాన్ని చాటి చెప్పారన్నారు. శ్రీరాముని జీవిత చరిత్రను, ధర్మ మార్గాన్ని తన రామాయణం ద్వారాసమాజానికి,తెలియజేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్స రం మహర్షి వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఎలాంటి చదువురాని వాల్మీకి తను మహర్షిగా మారి రచించిన రామాయణంలోని భాష ఎంతో సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఆనాటి భాషా సామర్థ్యాలను ఇప్పటికీమనం,వాడుతున్నామన్నారు. ఏభాష ,అయినావిద్యార్థులు, పూర్తిస్థాయిలో ఉపయోగించేలా మనం తెలియ జేయాల్సి న అవసరం ఉందన్నారు. మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ధర్మ మార్గాన్ని అనుసరించాలనికోరారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ కె. సీతారామారావు,మాట్లాడారు.జిల్లా, ఈ కార్యక్రమంలో మండల అధికారులు,తదితలు,పాల్గొన్నారు.






## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

*తుంగతుర్తి . అక్టోబర్ 7. ప్రభాత వా*

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సి.పి.ఐ. (ఎంఎల్ )మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో



కలిసి సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఇది భారత రాజ్యాంగంపై మతోన్మాదులు చేసిన దాడిగా ఆయన పేర్కొన్నారు. హిందూ మతోన్మాద ఫా పిస్టు పాలకులు చివరకు అత్యున్నత న్యాయస్థానాలను కూడా టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి దాడులు తనపై ప్రభావం చూపబోవని సిజెఐ పేర్కొనడం హ ర్షనీయమని అన్నారు. ఇలాంటి దాడులు చేసిన వారిని, వారి వెనక ఉండి ప్రోత్స హించిన వారిని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులను ప్రజలు ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ ) జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య, నాయకులు చంద్రయ్య, రామయ్య,వీరమల్లు, వెంకన్న,దశరథ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం కాలం చెల్లిందని అభిప్రాయం చెప్పిన సీజేఐ పై దాడి చేయడం హేమమైన చర్య

*త్యుంగతుర్తి. అక్టోబర్ 7. ప్రభాత వా*

స్తనాతన ధర్మం కాలం చెల్లిందని తన అభిప్రాయం చెప్పిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం దారుణమని, సనాతన ధర్మం ఎంత ప్రమాదమో ప్రజలు తెలుసుకోవాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన సుందర్ అన్నారు.సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి పై బూటు విసిరిన చర్య ను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ ఈ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవై పై ఒక న్యాయవాది బూటు తో దాడి చేయడం సమాజానికి సిగ్గుచేటు అని అన్నారు. ఇది భారత రాజ్యాంగం పైనే బూటు వేయడం అన్నారు. 75 ఏళ్ల రాజ్యాంగ పాలన లో గవాయి షెడ్యూల్ కేటగిరి నుంచి రెండోసారి దేశానికి ప్రధాన న్యాయమూర్తి అయ్యారన్నారు. అది కూడా పూర్తిగా సొంత అర్హతతతోనే అన్నారు. ఈ ఘటన దేశంలోని మొత్తం షెడ్యూల్ కులాలపై దాడిగా చూడాలన్నారు. రాజ్యాంగాన్ని విశ్వసించే అన్ని రాజకీయ పార్టీలు ఈ ఘటన పై ఎదుర్కొనేందుకు ఐక్యంగా పోరాడాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పర్వీన్, జాయింట్ సెక్రెటరీ మల్లెపాక రవికుమార్, న్యాయవాదులు జిల్లా కుమారస్వామి, తాళ్లపల్లి సత్యనారాయణ, వంగాల నాగరాజు, ఓర్సు రాజు, షేక్ వజీర్, గుగులోతు రాజారాం, పులిచెర్ల శ్రీనివాస్, బానోతు ప్రతాప్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థలో బిసిలకు రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించాలి.

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు

*తిరుమలగిరి అక్టోబర్ 7 ప్రభాతవార్త.*

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో ప్రతినిత్యం వహిస్తున్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సీపీఐ ,ఎంఐఎం, పార్టీల ప్రతినిధుల సమక్షంలో బిల్లును ఆమోదం తెలిపి పంపిన బిల్లును రాష్ట్ర గవర్నర్ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 ని రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేసిన రెడ్డి జాగృతి నాయకులు ఆ పిటిషన్ను వెనక్కి తీసుకోవాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక తిరుమలగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ బీసీ సంఘాల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లును తీర్మానం చేయడం జరిగిందని ఆ బిల్లును గవర్నర్ పంపిస్తే గవర్నర్ ఆ బిల్లులను పట్టించుకోకుండా నిరక్ష ్యంగా వహించడం జరుగుతుందని అన్నారు. దీంతోపాటు కొందరు రిజర్వేషన్ వ్యతిరేకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల 50 శాతం సీలింగ్ దాటడం జరుగుతుందని, హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు. బీసీలు స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులు కాకుండా కొందరు రిజర్వేషన్ వ్యతిరేకులు అతి ఉత్సా హాన్ని ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. దీనిని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ సమాజం గమనిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ వేసి ,ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో శాస్త్రీయంగా కులగణన జరగడం జరిగిందని ఇందులో బీసీల యొక్క జనాభా 56.33 శాతంగా తేలడం జరిగిందని, దీనిని ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని, మున్సిపాలిటీ చట్టాన్ని సవరించి 50 శాతం సీలింగ్ ని ఎత్తివేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిగినప్పుడు కచ్చితంగా ఇక్కడ జనాభా 56.33!! తేలినప్పుడు రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటదని అన్నారు. కానీ కొందరు రిజర్వేషన్ వ్యతిరేకిస్తున్నటువంటి కొన్ని పార్టీలు, కొన్ని అగ్రవర్ణ సంఘాలు సీలింగ్ ని చూపెట్టి కాలయాపన చేస్తున్నారని అన్నారు. భారతదేశంలో ఉన్న తమిళనాడు రాష్ట్రంలో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి 69 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పుడు, ఈ దేశంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిగి జనాభా తెలిసినప్పుడు రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. హైకోర్టులో ఈనెల 8న రిజర్వేషన్లపై తీర్పు వెలువడుతుంది కాబట్టి, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు గవర్నర్ దగ్గరికి వెళ్లి బీసీ బిల్లుల మీద చర్చించి ఆ బిల్లులను ఆమోదించే బాధ్యత అన్ని, పార్టీల మీద ఉందని అన్నారు. బీసీల పక్షాన మాట్లాడని పార్టీలను తెలంగాణలో ఉన్నటువంటి బీసీ సమాజం గుర్తుంచుకుంటుందని త్వరలో జరగబోయే ఎన్నికల్లో కచ్చితంగా ఆ పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం నుంచి గవర్నర్ కి మేము ఒకటే విన్నపించుకుంటున్నాం దయచేసి మీ దగ్గర ఉన్నటువంటి బీసీ బిల్లులను ఒకసారి క్షుణ్ణంగా అధ్యయనం చేసుకొని వాటిని ఆమోదించి రిజర్వేషన్లు కల్పించే దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, సామాజిక ఉద్యమకారులు కందుకూరి ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, యాదగిరి, కళాకారులు ప్రభాకర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తుమ్మ చంద్రమోళి, ప్రధాన కార్యదర్శి చింతకింది సోమనారాయణ, రజక సంఘం మండల అధ్యక్షులు పులిమామిడి సోమయ్య, పులిమామిడి బిక్షం, మేరు సంఘం నాయకులు గూడూరు వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు ముద్దంగుల యాదగిరి, దేవులపల్లి గణేష్, శ్యామల రమేష్, ముద్దంగుల రాజు, రాపాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిది నుండి యల్వోసి 7 లక్షల చెక్కు అందజేత

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 07(ప్రభాత వార్త)*

జాజి రెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామ నివాసి దండుగుల సంతోష్ గత కొంత కాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతు ప్రాణాపాయస్థితిలో ఉన్న విషయం కార్యకర్తలు ఎమ్మెల్యే మందుల సామెల్ కి చెప్పగా సీఎం సహాయనిది నుండి యల్ వోసి 7లక్షల చెక్కు మంజూరు చేయించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలు చెప్పగానే ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని చెక్కు అందజేసినందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ రోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతోష్ కు పండ్లు, బ్రేడ్ అందజేశారు. ఇట్టి సహయ నిధికి సహకరించిన శాసన సభ్యులు మందుల సామేలు గారి కి జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వజ్జ వీరయ్య వాక శ్రీను పల్లపు వెంకన్న దోరపల్లి వీరమల్లు మర్రి రాజశేఖర్ జడ శ్రీను పనస నాగయ్య మర్రి శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# ఉద్దేశపూర్వకంగానే న్యాయమూర్తి పై ఆర్ఎస్ఎస్ దాడి

నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి చేయడం ఆర్ఎస్ఎస్ ఉద్దేశపూర్వక దాడే అని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింద కుమారస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం, మండల కార్యదర్శులు కడియాల క్రాంతి కుమార్ కడియాల మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తో పాటు ఆర్ఎస్ఎస్ మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేస్తూ భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై బూట్లు విసిరి దాడి చేయడం హేయమైన చర్యని ఆయన దుయ్యబట్టారు. కేసు విచారణ చేస్తున్న సమయంలో న్యాయమూర్తి పై



ఉద్దేశపూర్వకంగానే దాడి చేయడం పట్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సమాజం తీవ్రంగా ఖండించిందని ఆయన పేర్కొన్నారు. ఖజురహో లోని ఏడు అడుగుల విష్ణుమూర్తి విగ్రహాన్ని పున ప్రతిష్ఠించాలని దాఖలా చేసిన కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయి ఈ కేసును కొట్టివేయడంతో పాటు సంబంధిత ఏఎస్ఐ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డిపార్ట్మెంట్కు సంబంధించిన విషయమని ఈ సమస్యను సున్నితంగా పరిశీలించే దశగా వెళ్లాలి తప్ప కోర్టును ఆశ్రయించే అవసరం లేదని హితవు పలకడంతో ఓర్వలేని ఆర్ఎస్ఎస్ నాయకులు న్యాయమూర్తి పై బూటు కాలుతో దాడి చేయడం సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో సనాతన ధర్మం పేరుతో ఇలాంటి దాడులు మరెన్నో జరుగుతాయని దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టబడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరి కుట్రలను మతోన్మాద చర్యలను ఎప్పటికప్పుడు బహుజనులు అన్ని వర్గాల ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలా దాడికి పాల్పడిన వ్యక్తులను మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా శిక్షి ంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు కోల లింగయ్య తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు గంగారపు లింగయ్య, ఇస్లావత్ నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం

చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ మండలంలో వేగవంతంగా సాగుతోంది. రాష్ట్ర ఎన్నికల సమీషన్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో సంబంధిత అధికారులు, యంత్రాంగం అప్రమత్తమయ్యారు. ఇటీవలే ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ తేదిలను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా దీనిపై ఇంకా సందిగ్ధత నెలకొన్న ప్పటికి అందుకు సంబంధించిన కార్యకలాపాలు మాత్రం యదావిధిగా సాగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియపై నేడు హైకోర్టులో తీర్పుపై ఉత్కంఠ ఉన్నప్పటికి యంత్రాంగం పనుల్లో నిమగ్నమయ్యారు.

**-13 నుండి నామినేషన్ల ప్రక్రియ షురూ...**

కాగా మండలంలో ఒక జడ్పిటిసి, 11 ఎంపిటిసి స్థానాలకు రెండో విడుతలో ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం 56 బూత్లు, ఒక స్పెషల్ ఆఫీసర్ నాలుగు క్లస్టర్లకు నలుగురు



రిటర్నింగ్ అధికారులు మండల పరిషత్ కార్యాల యంలో నామినేషన్లకు అందుబాటులో ఉండను న్నారు. కాగా ఈ నెల 13 నుండి 15 వరకు నామి నేషన్ల ప్రక్రియ 16న దరఖాస్తుల స్క్రూటిని, 17న వీటిపై అభ్యంతరాలు, 18న అప్పీలు ముగిసి జాబితా సిద్ధం చేయడం అలాగే 19న సాయంత్రం 3గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణ, అనంతరం అభ్యర్థుల తుది జాబిత ప్రకటించనున్నారు. అలాగే 27న ఎన్నికలు నవంబర్ 11న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

**-ఎన్నికలకు యంత్రాంగం సిద్ధం...**

**-ఎంపిడివో శ్రీవాణి**

కాగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఎంపిడివో శ్రీవాణి ప్రభాతవార్తతో తెలిపారు. ఇప్పటికే బూత్ల వారిగా ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. బూత్ల వారిగా సంబంధిత యాంత్రంగానికి అందివ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమీషన్ ప్రభుత్వ ఆదేశాలతో ఈ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా చేపడుతున్నామన్నారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగానే వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి అవగాహన సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు.



# పంట నష్టపరిహారం వెంటనే అందించాలి

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని మండల ఎన్నికల పరిశీలకులు నామాల సత్యనారాయణ, మండల ఎన్నికల కమిటీ కన్వీనర్ కొమ్మల గోపాల్ రెడ్డిలు అన్నారు. మంగళవారం నర్సంపేట రూరల్ మండల పార్టీ ఆధ్వర్యంలో చిన్న గురిజాల గ్రామంలో అతి వర్షాలు అదేవిధముగా యూరియా అందని కారణంగా నష్ట పోయిన పత్తి పంటను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో వారు భారీ వర్షాలు అదేవిధముగా యూరియా అందని కారణంగా అన్నీ పంటలు విపరీతంగా నష్టపోయాయని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు ప్రభుత్వం రూ 25 వెలు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ తోలి సీఎం కేసీఆర్ అధికారం లో ఉన్నపుడు రైతులకు విపత్కర పరిస్థితుల్లో అన్ని పంటలకు నష్ట పరిహారం అందించి ఆదుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడూరి రవి,మోటూరి రవి,బండారి రమేష్,భూక్యా



వీరన్న,గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం,మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ గడ్డం రాజు,మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి,పుప్పాల బిమయ్య,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్,పోతు శంకర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్,తదితులున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసం సోమశేఖర్ రెడ్డి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు కాసం మదన్ మోహన్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళవారం పరామర్శించారు ముందుగా జనార్దన్ రెడ్డి మృతదేహం పై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాజీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెట్టి రామ్మూర్తి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాబు సింగ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్ సింగ్ మాజీ కార్యదర్శి ఇంద్రారెడ్డి రేలకుంట గ్రామ అధ్యక్షుడు రమేష్ బుచ్చిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు బాలాజీ, పిఏసిఎస్ మాజీడైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎరుకల.రవీందర్, శంకరయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి హైస్కూల్లో ఖోఖో శిబిరం ప్రారంభం



చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం



ఖోఖో శిబిరం ప్రారంభమైంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని విద్య, యువజన క్రీడా విభాగాల ఆధ్వర్యంలో బాలికలకు మూడు నెలల పాటు ఖోఖోలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు శిబిరాన్ని జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్టు హర్షిత, పాఠశాల హెచ్ఎం తేజావత్జయ, క్రీడల ఇంచార్జి వీరగోని స్వప్నలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 20 పాఠశాలల్లో ఈ శిబిరాలు కొనసాగుతాయన్నారు. ముఖ్యంగా బాలికలు, క్రీడా రంగాల్లో ఆసక్తిని పెంచుకొని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ పాఠశాల చదువులతో పాటు క్రీడల్లో సైతం ఎంతో పేరు ఉందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ శిబిరాలను బాలికలు వినియోగించుకొని సత్తాచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్కుమార్, పిన్నింటి బాలాజీరావు, ఉదయ్కుమార్, సిహెచ్ మాధవి, ఎల్.మొగిళి, జి.సుందర్, కే.మాధవి, సతీష్కుమార్, రమాదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని జీడిగడ్డతండా గ్రామంలో మృతుని కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన భూక్య వస్రాం అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపిపి జక్క అశోక్, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్రెడ్డి, మాజీ సర్పంచ్ లాలోసింగ్, గుగులోతు మోహన్, పెరుమాండ్ల శ్రీధర్రెడ్డి, అండె వెంకటరాములు, అన్వేష్, బండెల్లి, బాబు, యాకయ్య పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్చెడ గ్రామశివారు హర్యానాయక్తండాలోని గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎస్ఐ రాజేష్రెడ్డి తెలిపారు. తండాలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టా మన్నారు. కాగా తేజావత్ నర్సింహ అనే వ్యక్తి ఇంట్లో పదిలీటర్ల గుడుంబా, 150లీటర్ల పానకంను గుర్తించి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యుడైన సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ఆలయ పూజారి ఈశ్వర శాస్త్రి గుండెపోటుతో మృతి

కారేపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త

సింగరేణి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన ఆలయ పూజారి గోదావరి ఈశ్వర శాస్త్రి(60) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. అర్చక సంఘం సభ్యులు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు మండలంలోని పరిసర ప్రాంతాల్లో గత 20 సంవత్సరాలకు పైగా అర్చక వృత్తి కొనసాగిస్తున్నాడు. కొంతకాలం దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేశారు. అర్చక సంఘం తరపున బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అర్చక సంఘం అధ్యక్షుడు కైలాస శర్మ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. సంఘం తరపున తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరుచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నెక్కొండ మండలంలోని కాంగ్రెస్ బాకీ కార్డును బిఆర్ఎస్



పార్టీ శ్రేణులతో కలిసి పెద్ది ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దొఖా పార్టీ అని తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్న ఆనాడు చెప్పినటువంటి గ్యారెంటీ కార్డు చూపించి ఫోటోలు దిగి మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖం చూపెట్టే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు



పెట్టేటువంటి ధైర్యం లేని కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతు అనేక మోసాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతుందన్నారు. గ్రామాల్లో పల్లెల్లో తండాల్లో ముఖం చూప లేని కాంగ్రెస్ పార్టీ వాళ్లు స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడే ధైర్యం లేదు, ప్రతి గ్రామాల్లో నిలదీసే పరిస్థితి ఉందనానరు. కెసిఆర్ అన్ని పథకాలు ఇచ్చారని, ప్రజలు అడగకున్న క్యూలైన్ లో నిలబడకుండా ఇంటికి పంపించినటువంటి ఘనత కేసీఆర్‌దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ నయా మోసాలకు పాల్పడుతూ ఆరు గ్యారెంటీలు 420 హామీల పేరు మీద గ్యారెంటీ కార్డుతో కాంగ్రెస్ నాయకులు ముఖం చూపెట్టుకోలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అప్పుడు అభయ హస్తం ముసుగులో ఆనాడు వారు ఇచ్చినటువంటి గ్యారెంటీ ఏదైతే ఉందో ఆ గ్యారెంటీ కార్డులో పొందుపరిచినటువంటి హామీలు దాని యొక్క చెల్లింపులు ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి, ఇవ్వాల్సినటువంటి బాకీలను ప్రజలకు వివరించాలన్నారు. ఆ బాకీ తో కూడినటువంటి వివరాలను కాంగ్రెస్ బాకీ కార్డు



ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రతి ఇంటింటికి చేరాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగనిసూరయ్య ,పాక్స్ చైర్మెన్లు మారం రాము, మాజీ ఎంపీపీ రమేష్,పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవు, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తోట సాంబయ్య,కొనిజెటి బిక్షపతి, ఈదునూరి యాకయ్య, తాటిపల్లి శివకుమార్, కారింగుల సురేష్ క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పచ్ లు, ఎంపిటిసి లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల యూత్ నాయకులు పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలు అమలు పరచని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

*ఖానాపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

హామీలు అమలుపరచడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుతానికి ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి ్మ వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఎన్నికల కమిటీ మండల కన్వీనర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం ఖానాపురం మండలపార్టీ, వేపచెట్టు తండా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ భాకీ కార్డ్స్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజులలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతుందన్నారు. రైతు లను, రైతు కూలీలను, మహిళలను, యువ కులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజల కు మోసం చేసిందన్నారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదు.. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డు పేరు మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల పాలనలో ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు.రైతులను ,మహిళలకు, యువకులను, నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయ కులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలు నాయక్ గ్రామ మాజీ సర్పంచ్ భూక్య వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాలి

*నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

యుద్ధోన్మాది అమెరికా అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న రెండు సంవత్సరాల మారణ హోమాన్ని ఆపాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు.అయన మాట్లాడుతు 1969 లో ఒస్లో నగరంలో చేసుకున్న శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ప్రతిక్షణం ఉల్లంఘిస్తుందని అన్నారు. ఉగ్రవాదులు దాక్కున్నారని పేరుతో విద్యాసంస్థలపై ప్రార్ధనా మందిరాలు మార్కెట్లు ప్రాంతాలలో జీవ రసాయన ఆయుధాలతో పాలస్తీనా ప్రజలను చంపుతున్నారని అన్నారు. ఇతర దేశాల నుండి మానవతా సహాయంతో అందుతున్న మందులు ఆహారాన్ని కూడా అడ్డుకుంటూ రాక్షసానందాన్ని పొందుతున్న ఇజ్రాయిల్ అమెరికా దేశాల దాష్టికాన్ని ప్రపంచం నిరసించిన స్పందన లేదని అన్నారు. సుమారు 64000 మందిని పాలస్తీనా పౌరులను పసి పిల్లలను చంపి ట్రంప్,నేతన్యహులు ఆధునిక రాక్షసులుగా ప్రపంచం ముందు నిలబడ్డారని అన్నారు.184 దేశాలు ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనాను దేశంగా గుర్తించిన ఇజ్రాయిల్ దేశానికి చీమకుట్టినట్టు కూడా కావటం లేదని




అన్నారు. ఇజ్రాయిల్ అమెరికాతో చేస్తున్న వర్తక వాణిజ్య రవాణాలను తక్షణమే నిలిపివేసి వారితో ఒప్పందాలను రద్దు చేసుకోవాలని అన్నారు. ప్రపంచ ప్రజలంతా ముక్తకంఠంతో నిరసించిన విద్వాన్మాద చర్యలు ఆపకపోవడం శోచనీయమని రవి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు డివిజన్ నాయకులు దార లింగయ్య సింగనమైన కట్టయ్య గడ్డి కొప్పుల రవి, రాజందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అలవెన్స్ స్కీం ఎదురు తక్షణమే విడుదల చేయాలి

*నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 07*

బెస్ట్ అవైలబుల్ స్కీం కి నిధులు తక్షణమే విడు దల చేసి విద్యార్థులను ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ ఎల్లారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్ డిమాండ్ చేసారు దిలీప్ మాట్లాడుతూ గత మూడేళ్ల గా బెస్ట్ అవైలబుల్ కి నిధులు లేక ఈ పథకం కింద పనిచేస్తున్న స్కూల్ యాజమాన్యలు అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి స్కూల్లు నడుపుతూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం తో తీవ్ర ఆందోళనకు గురవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ మంత్రి గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి ప్రభుత్వం విద్యార్థుల ను ఆదుకోవాలి అని పనికిరాని బతుకమ్మ చీరల కోసం నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థ పై ఎందుకీ నిరక్ష ్యమ్లా..? అన్నారు ఈ



కార్యక్రమం లో మేడి వాసుదేవ్ మండల కోశాధికారి పాలే మహేష్. సీనియర్ నాయకులు మేడి అశోక్, నరపాక రాజు, సోషల్ మీడియా ఇంచార్జి సిరిపంగి భూపాల్ లింగస్వామి, రామలింగయ్య, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి కల్యాణోత్సవం



*చిట్యాల రూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయ అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీవేణుగోపాలస్వామి, రుక్మిణి, సత్యభామ కళ్యాణమహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణమహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్షీ ్మనరసింహా, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాటం వెంకటేశం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు అద్దెల లింగారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు, సుంకెనపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు యాకారి లింగస్వామి, వెంబావి పాలసంఘం చైర్మన్ శ్రీశైలం, లింగయ్య తదితరులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీపట్టాభి రామాలయంలో సుదర్శన హోమం..

*. నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 07*



అనంత స్వర్ణగిరి పట్టాభి రామలయంలో పౌర్ణమి రోజు సందర్భంగా ఉంద్ర లింగారెడ్డి బాగ్యమ్మ ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీఉత్తరపల్లి మణికంఠ చార్యులు పౌరోహితులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా సుదర్శన హోమం నిర్వహించారుగణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ మండపారాధన స్వామి వారికి పంచామృత అభిషేకం నూతన పట్టు వస్త్రాలు అష్టోత్తర శతనామావళి పూజ సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమం లో అర్చకులు శివానంద్ మూసోజు నవీన్ శర్మ మేకల గోపాల్ యాదవ్ యాట వెంకన్న నన్నూరి వెంకట్ రెడ్డి సత్తయ్య పాల్గొన్నారు.

## అవుట్ కం బేసిడ్ ఎడ్యుకేషన్ పై అధ్యాపకులకు శిక్షణ.

*నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 07*

ప్రతి విద్యార్థి మరియు ప్రతి సబ్జెక్టులో మెరుగైన అభ్యసనాన్ని, సాంకేతికంగా మూల్యాంకనం చేసి ఫలితాల ఆధారంగా మెరుగైన చర్యలు తీసుకొనుటకు ఆస్కారం ఉన్నట్లు గణిత శాస్త్ర విభాగం అధ్యాపకురాలు డా హైమావతి వివరించారు . ఎంజియూ అధ్యాపకులకు అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ పై శిక్షణ కార్యక్రమంలో ప్రోగ్రాం మరియు కోర్స్ లక్ష్యాల ఆధారంగా మూల్యాంకన విధానాన్ని అధ్యాపకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువల రవి, ఐక్యూ ఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్ వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి ఉత్సవం

*. నార్కట్పల్లి ప్రభాకర్ అక్టోబర్ 07*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఆదికవి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్



, రిజిస్టర్ ఆచార్య ఆలువాల రవి ఇతర అధ్యాపకులతో వాల్మీకి నివాళులు అర్పించారు. తెలుగు అధ్యాపకులు జి నరసింహ మాట్లాడుతూ విలువలు ఆదర్శాల సమాహారం రామాయణంతో జగత్తుకు జ్యోతిని అందించిన మహాకవి వాల్మీకి అని కీర్తించారు. మనిషి మహర్షిగా రూపాంతరం చెంది మహాకావ్యాన్ని సృష్టించిన వాల్మీకి ఆదర్శప్రాయుడని అన్నారు. రామాయణంలోని సామాజిక మానవీయ విలువలు విద్యార్థులకు అనుసరణీయమని సూచించారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీలను ఏకం చేసి తాడన పీడనకు వ్యతిరేకంగా మహత్తరమైన పోరాటాన్ని నడిపిన గోండు యోధుడు కొమరం భీమ్‌కి ఘన నివాళులు అర్పించి మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఆకుల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా శ్రీదేవి, డా అరుణప్రియ, డా మదిలేటి, డా పందరయ్య, డా శ్రవణ్, డా శ్రీనివాస్, డా సైదులు పాల్గొన్నారు.

# ఓ వ్యక్తి ప్రాణం తీసిన 10 రూపాయల వడ్డీ

**వ్యాపారి బాధిత ఇంటిని ధ్వంసం చేసిన గ్రామస్తులు**

**ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికార యంత్రాంగం పట్టించుకోని వైనం**

**ప్రజలను మోసం చేస్తే పోలీస్ శాఖలో మోసం చేసిన వ్యక్తిపై శిక్షలు లేవా?**

**గిరిజన కుటుంబాలను ఆసరాగా చేసుకుని మోసం చేసిన వ్యక్తికి పోలీస్ శాఖ శిక్షించదా?**

*పెద్ద అడిశర్లపల్లి,07, అక్టోబర్,ప్రభాత వార్తా:*

తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర ప్రజలను అధిక వడ్డీ ఆశ చూపించి మోసం చేసిన వ్యక్తి బాలాజీ నాయక్ కుటుంబాలపై చర్యలు తీసుకోవాలని పిఏపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నీ బాధిత కుటుంబాల ప్రజలు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖను వేడుకున్న పట్టించుకోని అధికార యంత్రాంగం కారణంగా ఒక నిండు ప్రాణం బలిగొన్న సంఘటన మిర్యాలగూడ మండలంలో మంగళవారం నాడు చోటు చేసుకుంది, ఈ విషయం తెలుసుకున్న పీఏ పల్లి మండలం స్థానిక ప్రజలు మోసం చేసిన వ్యక్తి బాలాజీ నాయక్ ఇంటిని ధ్వంసం చేయడంతో పాటు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు, గ్రామస్తులు బాధితులు కుటుంబాలు తెలిపిన వివరాల ప్రకారం పిఏ పల్లి మండలానికి చెందిన వ్యక్తి బాలాజీ నాయక్ అనే వ్యక్తి పీఏ పల్లి మండలం తో పాటు,మిర్యాలగూడెం ప్రాంతానికి చెందిన వ్యక్తికి వద్ద 35 లక్షలు అధిక వడ్డీ ఆశ చూపి మోసం చేయడంతో తమ కుటుంబాన్ని పోషించుకొని పరిస్థితుల్లో ఏమి చేయని పరిస్థితుల్లో వ్యక్తి సంహారక మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న సంఘటన మంగళవారం నాడు మిర్యాలగూడలో ప్రాంతంలో చోటు చేసుకుంది, ఇట్టి విషయం తెలుసుకున్న పీఏపల్లి మండలం పలుగుతండకు చెందిన గిరిజన బంధువులు బాలాజీ నాయక్ ఇంటిపై దాడి చేసి ఇంట్లోని సమానులు, ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది,ఓ గిరిజన వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడంతో మండలంలోని గిరిజన కుటుంబాలు అశోక సముద్రం మునిగిపోయాయి,ఈ సందర్భంగా ఎన్నో బాధిత కుటుంబాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పీఏ పల్లి మండలంలో వద్దిపట్ల, పలుగు తండా, చింతల్ తండా, పీఏ పల్లి, దుగ్యాల, మండలంలోని ఎన్నో గ్రామాలలోని గిరిజన కుటుంబాలను వేల కోట్లు మోసం చేసిన వ్యక్తి బాలాజీ నాయక్ అని వారు బాధను వ్యక్తం చేస్తున్నారు, ఇన్ని కుటుంబాలను మోసం చేసిన వ్యక్తి బాలాజీ నాయక్ అతనిపై కుటుంబం పైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మండలంలోని గిరిజన కుటుంబాలు పోలీస్ శాఖను వేల కోట దండాలను పెడుతూ పోలీసులను వేడుకుంటున్నారు, వేలకోట్ల రూపాలను మోసం చేసిన వ్యక్తి దర్జాగా ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ అండదండలతో నాలుగు నెలల నుంచి పోలీసులకు ఈ విషయం తెలిసిన పట్టించుకున్న దాఖలు లేవు, పోలీస్ శాఖ ను ఆసరాగా చేసుకుని బాలాజీ నాయక్, అతని కుటుంబం హైదరాబాదులో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడని మండలంలోని బాధిత కుటుంబాలు తమ ఆగ్రవాన్ని వ్యక్తం చేస్తున్నారు, గత ఆరు నెలలుగా మండలంలో మోసపోయిన కుటుంబాలను ఆదుకోవడానికి పోలీస్ శాఖ వెనకందు వేస్తుంది అనడానికి కారణం ఏమిటో తెలియదు? ప్రజా ప్రతినిధులు, జిల్లా పోలీస్ శాఖ అధికార యంత్రాంగానికి విషయం తెలిసినప్పటికీ పట్టి పట్టనట్టు వ్యవహరించడంపై మండలంలోని ప్రజలు అధికార పోలీస్ యంత్రాంగం కుమ్మక్కయ్యారని మండలంలోని ప్రజలు అనుకోవడం జరుగుతుంది, ఎన్నో కుటుంబాలను వీధిన పాలు పడకముందే మోసపోయిన గిరిజన కుటుంబాలకు బాధిత వ్యక్తి నుంచి న్యాయం చేయాలని మండలంలోని ప్రజలు వేడుకుంటున్నారు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ శాఖ యంత్రాంగం స్పందించని వేళలో పీఏ పల్లి మండలంలో ఎన్నో గిరిజన కుటుంబాలు వీధిన పడడంతో పాటు ఆత్మహత్యలు జరిగే సంఘటనలు చాలా ఉన్నాయని బాధిత కుటుంబాలు తెలిపాయి, జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి మోసం చేసిన వ్యక్తిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేసి మరో గిరిజన కుటుంబం వీధిపాలు కాకుండా ఆదుకోవాలని ప్రజలు పోలీస్ శాఖను వేడుకుంటున్నారు, వేల కోటి రూపాయలు మోసం చేసి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న బాలాజీ నాయక్ అనే కుటుంబాన్ని త్వరలోనే అరెస్టు చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తారని ఆలోచనలో పీఏ పల్లి మండలంలోని గిరిజన కుటుంబాలు పోలీస్ శాఖను వేడుకుంటున్నారు, బాలాజీ నాయక్ అనే వ్యక్తితో పాటు మండలంలో మరో వ్యక్తి మధు అనే వ్యక్తి కూడా వేలకోట్లలో సామాన్య ప్రజలను మోసం చేసినట్లు వార్తలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి, వీరిద్దరి కారణంగా మోసపోయిన బాధ్యత కుటుంబాలను ప్రభుత్వ చొరవ తీసుకొని పోలీస్ శాఖ బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు, ఇట్టి విషయంపై గుడిపల్లి పోలీస్ శాఖను వివరణ కోరగా నేటి వరకు బాలాజీ నాయక్ అనే వ్యక్తిపై మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని గుడిపల్లి ఎస్సై నరసింహులు తెలిపారు, బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేసినట్లయితే సంబంధించిన వ్యక్తిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.





## సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత ,బాధ్యత పెరుగుతుంది.

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

*సూర్యాపేట, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత ,బాధ్యత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 12వరకునిర్వహిస్తున్న,సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా,మంగళవారం,సూర్యాపేటలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన. వారోత్సవాలకు ఆయన, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత పౌర సమాచార అధికారులు ,పబ్లిక్ అథారిటీలపై ఉందని కలెక్టర్ అన్నారు. ఆయా పబ్లిక్ అథారిటీలు వారి దగ్గర ఉన్న సమాచారాన్ని పౌరులు కోరితే ఇవ్వాలని ,ఏ పద్ధతిలో సమాచారం కోరితే ఆ పద్ధతిలో ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, ఎట్టి పరిస్థితులలో తప్పు సమాచారం ఇవ్వద్దని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారం యంత్రాంగాలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతుందని తెలిపారు.అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,డిఆర్డిఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డి.ఎఫ్.ఓ. సతీష్, జిల్లా,మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు.

*భువనగిరి అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోగ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏ ఏ దశలలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు అందరూ కూడా తమ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.. ఆశ వర్కర్లు అందరూ తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. గ్రామాల్లో పల్లె దవాఖాన ల్లో కూడా ఎం ఎల్ ఎచ్ పి లు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని, సమయం పాలన పాటించాలన్నారు.ఆశా వర్కర్లు గ్రామాల్లో ఉన్నా గర్భిణి మహిళలతో రెగ్యులర్ గా మాట్లాడుతుండాలి, ప్రతి గర్భిణి స్త్రీ సాధారణ ప్రసవాలకు ,సిజేరియన్ కి గల తేడా వారికి అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. నార్మల్ డెలివరీ కి సిద్ధం చేయాలని, అప్పుడే వాళ్ళు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామంలో చేపట్టిన ఫీవర్ సర్వేలో ఏమైనా విష జ్వరాలు వచ్చాయా ఉంటే మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రులకు తరలించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ ప్రవీణ్ ,డాక్టర్ హైమావతి తోపాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహించాలి.

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్.**

*సూర్యాపేట, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో ఎలాంటిపొరపాట్లకు,తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నామినేషన్లు మొదలుకొని ఎన్నికలప్రక్రియ,పూర్తయ్యేంతవరకు ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని, ముఖ్యంగా నామినేషన్ల సందర్భంగా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి రాజ్యాంగపరమైన అంశాల పట్ల పొరపాట్లకు తావివ్వద్దన్నారు . ఎన్నికలకు సంబంధించి అన్ని అంశాల పట్ల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగిఉండాలనిచెప్పారు.సూర్యాపేట జిల్లాలో రెండు విడతల్లో ఎన్నికలు జరగనుండగా,మొదటి విడతనసూర్యాపేటడివిజన్ ,అనంతరం హుజూర్నగర్ ,కోదాడ డివిజన్లలో ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. మొదటి విడతన సూర్యాపేట డివిజన్లోని 11 మండలాలలో 112 ఎంపీటీసీ స్థానాలు, తదుపరి విడతన కోదాడ, హుజూర్నగర్ లోని 12 మండలాలలో 123 ఎంపిటిసి స్థానాలకు,ఎన్నికలునిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మొదటి విడతన అక్టోబర్ 9న, రెండవ విడత ఎన్నికలకు అక్టోబర్ 13న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులకు, పిఓ లకు, నోడల్ అధికారులకు ఎన్నికల సంఘం ద్వారా హ్యాండ్ బుక్కులు ఇవ్వడం జరిగిందని ,అంతేకాక ఎప్పటికప్పుడు సర్క్యులర్లు జారీ చేయడం జరుగుతున్నదని, వీటన్నిటిని ప్రతి ఒక్కరు చదవాలని కోరారు.మాస్టర్ ట్రైనర్,రమేష్,జడ్పిటిసి ,ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియ పై పూర్తిస్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నోటీసు జారీ చేయటం మొదలుకొని నామినేషన్ల స్వీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, బరిలో ఉన్న అభ్యర్థుల ప్రకటన తదితర అన్ని అంశాలను వివరించారు. నామినేషన్ల,స్వీకరణసందర్భంగా, అలాగే నోటిఫికేషన్ జారీలో ఎలాంటి తప్పులు ఎలాంటి కొట్టివేతలు, దిద్దివేతలు ఉండరాదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆదేశాల ప్రకారం 9వ తేదీ ఎంపిటిసి, జడ్పిటిసి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ జారీ తో పాటు, ఓటరు జాబితాను సైతం ప్రచురించాల్సి,ఉంటుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని మండలాల ఆర్వోలు, సహాయ రిటర్నింగ్ అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ,పరిశీలన ,ఉపసంహరణ, స్వీకరించాల్సిన ధృవపత్రాలు ఇతర అన్ని అంశాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ కె. సీతారామారావు , జెడ్పి సీఈవో, ఇన్చార్జి డి ఆర్ డి ఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఎఫ్ఓ సతీష్, నోడల్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

